ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 19, ఫిబ్రవరి 2025 16 పేజీలు

## బీసి జనాభాను తగ్గించి చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం



16లో.. ఎంపీ ఈటెల రాజేందర్





2లో..

# కారు బే ఫికర్

- ఎమ్మెల్యే దాటికి ఉనికిని కోల్పోతున్న బీఆర్ఎస్
- నాయకుల వలసలతో కార్యకర్తలు బేజారు
- భద్రాచలం డివిజన్‌లో డ్రైవర్ లేని కారు ..?
- బెల్లం చుట్టూ ముసిరిన ఈగలు ఎటుపోయాయి ..?
- భద్రాద్రికి వలసపక్షులే దిక్కా..?
- అధిష్టానం నిర్ణయాలతో పార్టీ మనుగడ ప్రశ్నార్ధకం
- కమిట్‌మెంట్‌తో పనిచేసే వారికి బాధ్యతలు అప్పగించడంలో జాప్యం

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ మనుగడ ప్రశ్నార్ధకంగా మారిందని కారు బేఫికర్‌లో పడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భద్రాచలం నియోజకవర్గం ప్రతిపక్షం లేని రీతిలో అక్కడ ఇక్కడ అన్న తేడా లేకుండా గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ఎక్కడ చూసినా కారు పార్టీ కార్యకర్తలే కనిపించేవాడు. ఒక జిల్లా అధ్యక్షుడు వస్తే జిల్లా మినిష్టర్‌ను మించి ఫాలోవర్స్‌తో కళకళలాడుతూ ఉండే బీఆర్ఎస్ కార్యాలయం నేడు ఆ జిల్లా అధ్యక్షుడు వస్తే పట్టుమని పది మంది కార్యకర్తలు కనిపించని పరిస్థితికి దిగజారిందని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది స్వయాన రాష్ట్రష, జిల్లా, పార్టీ నాయకత్వంలోపమేనని, నేటి వరకు నియోజకవర్గ ఇంచార్జ్‌ను నియమించడంలో విఫలం కావడమేనని, క్యాడర్‌కు భరోసా ఇచ్చి నేనున్నానని, మీ కష్టాలను నా కష్టాలుగా భావించి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పోరాడుదామని చెప్పే నాయకుడు కరువయ్యారు. భద్రాచలం నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా ఉన్న ఆ నాటి డా.తెల్లం వెంకట్రావు జిల్లాలో 10 నియోజకవర్గాల్లో అధికార పార్టీకు వ్యతిరేక పవనాలు వీచినా కార్యకర్తలు, నియోజకవర్గ పరిధిలోని నాయకులు చెయ్యి చెయ్యి కలిపి నడుం బిగించి భద్రాచలం నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా గులాబీ జెండా ఎగురవేసి ఎమ్మెల్యేను బీఆర్ఎస్ పార్టీకు బహుమతిగా అందించారు.

2లో..

## ఏసీబీకి చిక్కిన రేంజర్, బీట్ ఆఫీసర్..



### లంచం అడిగితే 1064కు సమాచారం ఇవ్వండి : డీఎస్పీ రమేష్

ఇల్లందు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:
దేశంలో, రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట రోజు ఎసిబి అధికారులకు లంచగొండులు చిక్కుతున్న, చిక్కి జైలుకు వెళ్తున్నా వారిలో మాత్రం మార్పు రావడం లేదు.. అక్రమ సంపాదనకి అలవాటు పడ్డ అధికారులు అన్ని వర్గాల వారిని పీడిస్తూనే ఉన్నారు.. కొంతమంది డబ్బులు ఇచ్చి మౌనంగా భరిస్తున్నారు..

2లో..

## మా జీతంకోసం రైతుకి ద్రోహం

- నర్సరీల నిర్వహణలో క్షమించరాని నిర్లక్ష్యం
- పామాయిల్ రంగంలో పనిచేసే వారు లేరు
- "ఎస్ఓపి" నిబంధనలను ఆయిల్‌ఫెడ్ గాలికొదిలింది
- లోపాలు చెబితే కడుపుమీద కొడుతున్నారు
- అన్నీ మూసుకుని అక్రమాలు సహించాలి
- క్షేత్రస్థాయి సిబ్బంది ఆక్రందన
- సిద్దిపేట లో తోటలు తొలగిస్తున్నారు
- కన్మనూర్ కథలేంటి



అశ్వారావుపేట-ప్రభాతవార్త : తెలంగాణా ఆయిల్‌ఫెడ్‌లో పామాయిల్ నర్సరీల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందనీ.,లోపాలను ఎత్తిచూపి వ్యవస్థని సరిచేసే సాహసం చేస్తే.,హైద్రాబాద్ కన్నెర్రచేసి కడుపుమీద కొడుతుందనీ.. కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది ప్రభాతవార్త వద్ద కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు. వారు వెల్లడిస్తున్న విషయాలు వింటుంటే సమాఖ్యలోని ఒకరిద్దరు పెత్తందార్ల నియంతృత్వ పోకడలు సగటు రైతు ప్రయోజనాలను నిలువునా నరికేస్తున్నట్లు అవగతమవుతుంది. ఖచ్చితంగా ఈ పూర్వాపరాలను చర్చించి తీరాలి. రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో 11 సీడ్‌లింగ్ నర్సరీల నిర్వహణ సాగుతున్న విషయాన్ని..

# కారు బే"ఫికర్"

(మొదటి పేజీ తరువాయి..)

తదానుగుణంగా బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడం, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం .. నియోజకవర్గ అభివృద్ధే మంత్రంగా ప్రచారం చేసుకుంటూ నియోజకవర్గ ఇంచార్జ్, ఎమ్మెల్యే అయిన డా.తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగింది. అనంతరం ఒక్కొక్కరిగా తన అనుచరగణాన్ని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటూ బీఆర్ఎస్ పార్టీ మనుగడలో ప్రశ్నార్ధకంలో పడేశారు. ఇంతటి ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడుతున్నా ... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించిన ఏకైక నియోజకవర్గంలో బలమైన క్యాడర్‌ను కాపాడుకునే చర్యలు కానీ, భరోసా ఇవ్వడంలో కానీ రాష్ట్ర పార్టీ పూర్తిగా విఫలమైందనడంలో ఎటువంటి సందేహం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### భద్రాచలం డివిజన్‌లో డ్రైవర్ లేని కారు ..?

భద్రాచలం నియోజకవర్గంలో కారును సమర్ధవంతంగా డ్రైవర్ లేని పరిస్థితి ఏర్పడింది. దీని అంతటికి కారణం బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ తీర్ధం పుచ్చుకున్న వెంటనే నియోజకవర్గానికి ఒక బలమైన, ప్రజాధారణ ఉన్న నాయకుడిని ఇంచార్జ్‌గా నియమించకపోవడమే కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు భద్రాచలం నియోజకవర్గంలోనే ఒక బలమైన గుర్తింపు కలిగిన, కమట్‌మెంట్‌కు మారుపేరు అయిన, తనను నమ్ముకున్న కార్యకర్తలకు కొండంత అండగా ఉండే నాయకుడిగాను, నియోజకవర్గంలోనే రామన్న కష్టం వచ్చింది అనగానే నేనున్నాను అని ముందుండి నడిపించే నాయకుడిగా పేరున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జిల్లా జాయింట్ సెక్రటరి రావులపల్లి రాంప్రసాద్ తన యొక్క కార్యకర్తలతో అప్పటి సీఎం కేసీఆర్ పాలనపై ఆకర్షితుడై భద్రాచలం నియోజకవర్గంలో పాతుకుపోయిన దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగింది. అయితే ఆనాడు అటు రాష్ట్ర నాయకత్వం, ఇటు జిల్లా నాయకత్వం, మీ సేవలు పార్టీకు అవసరం అని, మీ సహకారం ఉంటే సునాయసంగా భద్రాచలం అసెంబ్లీ గెలిచి తీరుతామని అనంతరం, మీ సేవలను గుర్తించి మీకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇచ్చినట్లు సమాచారం. తనను నమ్మి గత 30 సంవత్సరాల పైబడి గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు ఎన్నో ప్రజాపోరాటాల్లో పాల్గొన్న నాయకులు తన వెమ్మట నడిచి బీఆర్ఎస్ పార్టీ తీర్ధం పుచ్చుకున్నారు. నాయకత్వం తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తివంచన లేకుండా పనిచేసి భద్రాద్రి గడ్డలో గులాబీ జెండా రెపరెపలాడించడానికి అహర్నిశలు శ్రమించాడు.

ఇంతటి కమిట్‌మెంట్‌తో పనిచేసే నాయకుడిని పార్టీ సేవలలో ఉపయోగించుకోవడంలో బీఆర్ఎస్ నాయకత్వం పూర్తిగా విఫలం అయిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కరుడు కట్టిన గులాబీ నేతలు అని చెప్పుకునే కొందరు నేతలు ఎన్నికల అనంతరం ఎమ్మెల్యేతో పాటు పార్టీని "చుక్కాని లేని నావవలే" నడి గోదావరిలో వదిలేసి తమ దారి తాము చూసుకున్నారు. కానీ ఎన్నికల ముందు అధిష్టానం ఇచ్చిన మాటను అదికారం కోల్పోయి నిలబెట్టుకోలేకపోయినా తాను ఇచ్చిన మాటపై నిలబడి పార్టీకు వెన్నుదన్నుగా నిలిచాడు. నేటికి భద్రాచలం పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏ ఒక్క ప్రజా పోరాట కార్యక్రమాలు నిర్వహించినా ఇతర పార్టీల నుంచి వలస వచ్చి నాయకులే కనిపిస్తున్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పదువులు అనుభవించిన ఏ ఒక్క నాయకుడు ప్రజా పోరాటంలో కనపడకపోవడం గమనార్హం. ఒక్క భద్రాచలంలోనే కాకుండా నియోజకవర్గంలో చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లో ముఖ్యంగా అధికారం ఉన్నప్పుడు బెల్లం చుట్టూ ఈగలు ముసిరినట్టు ముసిరిన నాయకులందరూ నేడు కొంతమంది, మొఖం చాటేసి కొంతమంది ప్రవర్తిస్తున్నా కమిట్‌మెంట్‌తో పార్టీలోకి వలసలు వచ్చిన కార్యకర్తలే పార్టీకు అండదండగా నిలబడుతున్నారు.

### కమిట్‌మెంట్‌తో పనిచేసే వారికి బాధ్యతలు అప్పగించడంలో జాప్యం

భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి కమిట్‌మెంట్‌తో పనిచేసి అతిముఖ్య నాయకులలో మానె రామకృష్ణ, సీపీఐ నుంచి వచ్చిన రాంప్రసాద్ వంటి సీనియర్ నాయకుల అనుభవాలను పార్టీ వినియోగించుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారా ... లేక జిల్లా అధ్యక్షుడి ప్రాబల్యం పెంచుకోవడం కోసం నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడం లేదా అని నియోజకవర్గ కార్యకర్తలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఒక పక్కన కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, మరో పక్కన తాజా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అధికార పక్ష, ప్రతిపక్ష తీరులో పోటీ పడి పార్టీని ముందుండి నడిపిస్తుంటే గల్లీ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు బలమైన క్యాడర్ కలిగి ఉన్న బీఆర్ఎస్ పార్టీ చేతులారా పార్టీ భవిష్యత్తును నాశనం చేస్తుందని, రాష్ట్ర, జిల్లా నాయకుల తీరుపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికైనా కారు పార్టీ స్టీరింగ్‌ను కమిట్‌మెంట్‌తో పనిచేసే నాయకుల చేతిలో పెట్టి పార్టీ మనుగడను కాపాడాలని, లేని పక్షంలో నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అనేదే కనుమరుగయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు జోష్యం చెపుతున్నారు. అంతేకానీ రాజకీయ లబ్ధి కోసం వ్యక్తిగత స్వలాభం కోసం రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గంలో ఏదో పట్టు సాధించాలనే ఆలోచనలతో నియోజకవర్గానికి ఇంచార్జ్‌ను నియమించకుండా తాత్సారం చేస్తున్న రాష్ట్ర, జిల్లా నాయకుల తీరు పలు అనుమానాలకు తావిస్తుంది. నియోజకవర్గంలో గ్రామగ్రామన గుర్తింపు పొంది కమిట్‌మెంట్‌తో పనిచేస్తున్న బలమైన సామాజిక వర్గం, రాజకీయ అనుభవం, కలిగిన వ్యక్తి కానీ, పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీనే నమ్ముకునే పనిచేస్తున్న వ్యక్తులను తక్షణమే నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించి పార్టీ పటిష్టతను పాటుపడాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు. అయితే ప్రస్తుత జిల్లా అధ్యక్షుడు మండలాల వారీగా కన్వీనర్లను, కో.కన్వీనర్‌లను నియమించి పార్టీ కార్యకర్తలు నిర్వహిస్తున్న తీరు పట్ల అనేక విమర్శలకు తావిస్తుంది. తక్షణమే నియోజకవర్గ ఇంచార్జ్‌ను నియమించి ప్రతి మండలంలోను అధ్యక్ష, కార్యదర్శులను పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వాన్ని కార్యకర్తలు కోరుతున్నారు.

# మా జీతంకోసం రైతుకి ద్రోహం

(మొదటి పేజీ తరువాయి..)

ఎండి ఈమధ్య వెల్లడించారు. పెద్దఎత్తున ఈ సాగు విస్తరణ కోసం పాటుపడాలంటూ.,వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏదైతే ఆశిస్తున్నారో.,తదనుగుణ చిత్తశుద్ధి మొక్కల పెంపకంలో ఏకోశానా లేనేలేదని రేగళ్ళపాడు తాజా ఉందంతం ఇప్పడికే బయటపెట్టింది. నిర్వాహకుల పరువు నిలువునా విధీన పడింది. 3లక్షల 2023 కన్‌సైన్‌మెంట్ మొత్తం ఎందుకూ పనికిరాదని రైతాంగం నమ్ముతున్నది. ఫెడరేషన్ పెద్దలు ఏవేవో సాంకేతిక పదాలతో కూడిన పనికిమాలిన సమర్ధింపులు వల్లించినా ఆ పప్పులేవీ ఉడికే పరిస్థితి లేదు. ఈ క్రమంలో ఈమధ్య సాగిన విచారణా ప్రహసన క్రమం అనేక విస్తుపోయే వ్యవహారాలను బయటపెట్టింది. అవేమిటో నిశితంగా పరిశీలిద్దాం.

### "ఎస్ఓపి" నిబంధనలు పాటించారా : విచారణాలో ప్రధాన ప్రశ్న

మూడు లక్షల కన్‌సైన్‌మెంట్ విఫలంపై నడిచిన విచారణలో ఓ ప్రధాన ప్రశ్న నిర్వహణాసమర్ధతకు అద్దం పడుతుంది. ఓ క్షేత్రస్థాయి ఉద్యోగిని విచారణా సంఘం దీనిపై నిలదీసినట్లు తెలిసింది. "మీరు ఎస్ఓపి నిబంధనలు పాటించారా" ? ఇది ప్రశ్న. దీనికి ఆ ఉద్యోగి చాలా తీవ్రంగా స్పందించారట. "నిమజేనండీ ఖచ్చితంగా ఎస్ఓపి నిబంధనలు పాటిస్తేనే నర్సరీలో పెరిగే మొక్కలు అక్కరకు వస్తాయి. కానీ ఫెడరేషన్ పెద్దలే ఈ నియమాలకు నిప్పుపెట్టేలా ప్రవర్తిస్తే మేమేం చేయాలి" ఇదీ కర్రుకాల్చి వాతపెట్టే సమాధానం.

### అసలు మతలబంతా ఈ క్వశ్చన్‌లోనే ఉన్నది. దీన్ని విశదీకరించుకుందాం. "ఎస్ఓపి" అంటే ఏమిటి ?

ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్యకర పామాయిల్ సీడ్‌లింగ్స్ ఉత్పత్తికోసం "స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్" అనే ఓ విధానాన్ని అమలు చేస్తున్నారు. దీన్నే "ఎస్ఓపి" అని వ్యవహరిస్తారు. "రౌండ్‌టేబుల్ ఆన్ సస్టెయినబుల్ పామ్ ఆయిల్ (ఆర్ఎస్‌పిఓ)" అనే గ్లోబల్ ఆర్గనైజేషన్ వారు ఇందుకోసం అనేక శాస్త్రీయ నిమయాలను నిర్దేశించారు. ఆయిల్‌పాం ఉత్పత్తిచేసే దేశాలన్నీ ఈ "ఎస్ఓపి" గైడ్‌లైన్ పాటించితీరాలి. రేగళ్ళపాడు విచారణా కమిటీసైంతం ఇదే అంశాన్ని లేవనెత్తినప్పుడు ఆ ఉద్యోగి నిర్మోహమాటంగా అంతకుమించి ధైర్యంగా వాంగ్మూలమిచ్చినట్లు తెలిసింది. వాస్తవానికి ఈ ఎస్ఓపి గైడ్‌లైన్స్ ప్రకారం ఒక మొక్క నర్సరీలో కనిష్ఠంగా 12 మాసాలు.,గరిష్ఠంగా 14 మాసాల వరకూ మాత్రమే పెరగాలి. ఆపై తక్షణం రైతుక్షేత్రాలకు నాటేందుకు వెళ్ళిపోవాలి. లేకపోతే ఏమవుతుందంటే నర్సరీలో ఉన్నచోటే ఉన్న మొక్కల వేళ్ళు ఆ బ్యాగులు చీల్చుకుని అదే నర్సరీలోని భూమిలోకి పాతుకుపోవడం మొదలవుతుంది. అదే జరిగితే ఆ తర్వాత బలవంతంగా ఆ మొక్కను పీకి రైతుకి సరఫరా చేస్తే (రూట్‌పెనట్రేట్) కారణంగా దాని పెరుగుదల అదే నిష్పత్తిలో ఉత్పత్తికి తీవ్ర విఘాతం కలుగుతుందని "ఎస్ఓపి" నిబంధనలు చెబుతుండగా, మరి 18మాసాలకు పైగా నర్సరీలోనే పెంచండంటూ ఓ విశ్రాంత సాంకేతిక సలహాదారు శెలవిచ్చినట్లు అక్కడి నర్సరీ రికార్డుల చెబుతున్నాయ కదా. మరి "ఎస్ఓపి" నిబంధనలను బాధ్యతగల వారే ఉల్లంఘించినట్లు కాదా అనేది ఇప్పుడు ప్రధానం. దీనికి సంబంధించి ప్రభాతవార్తకు రికార్డు ఆధారాలు కూడా చిక్కాయి. ఇలా బలవంతంగా మొక్కను పెరికి ఫీల్డ్‌లో నాటితే అది నెలదాకా తేరుకోదు. దీన్నే ట్రాన్స్‌ప్లాంటేషన్ షాక్ అని అంటారు. ఇలాంటి చర్యవల్ల రైతు తన పొలంలో నాటిన తర్వాత దాని జీవితం ఏడాది వెనక్కి వెళ్ళిపోతుందట. ఇలా చెప్పుకుంటూ పోతే గ్రంథం అవుతుంది. స్థూలంగా తెలిసేదేమంటే ఎస్ఓపి నిబంధనలను బాధ్యతగలవారే గాలికొదిలారనే దానిపై విచారణా సంఘం దృష్టిపెట్టి.,భవిష్యత్తులో ఏం చేయాలనే దానిపై ఫెడరేషన్‌కి సూచలనివ్వాలని రైతాంగం కోరుకుంటున్నది.

### లోపాలు చెబితే కడుపుకొడుతున్నారు

అనుభవమున్న క్షేత్రస్థాయి సిబ్బంది ఏదేని నర్సరీ లోపాలను నివేదించాలని చూస్తే హైద్రాబాద్ కన్నెర్రచేస్తుందని ఆవేదన వ్యక్తమయింది. ఓ ఉద్యోగి ఇదే విషయాన్ని నొక్కి చెప్పారు. మీరు అన్నీ మూసుకుని పనిచేయాలి తప్ప, మాకు పాఠాలు చెబితే సహించమనే ప్రమాదకర ధోరణి రాజ్యమేలుతున్నదని కన్నీటిపర్యంతమయ్యారు. అంతే కాదు వేరే ఏదేని మరో ప్రైవేటు కంపెనీకి వెళ్ళేందుకు యత్నించినా.,అక్కడా తమమీద ఛేదుకాయలు కోసి కడుపుకొడతారనే భయం కూడా తమలో ఉన్నదని వాపోయారు. దీంతో గత్యంతరం లేక మొక్కల పెంపకం అడ్డగోలుగా నడుస్తున్నా మీ జీతాలకోసం రైతుకి ద్రోహం చేస్తున్నామనే పదాన్ని కూడా వాడటం గమనార్హం. లక్షకి 25వేల కల్లింగ్ మొక్కల ఎగ్జెంప్షన్ ఉండగా, 80వేల ప్రొడక్షన్ చూపాల్సిందేనంటూ మెడపై కత్తిపెడతారని, మరి ఇలాంటి పరిస్థితుల్లో పై 5వేలు కూడా ఖచ్చితంగా "కల్లింగేకదా" అని ప్రశ్నించారు. ఇవి రైతు క్షేత్రాల్లోకి చేరితే పరిస్థితి ఏమిటనే జాలిదయా కూడా లేవని వారు ఎద్దేవా చేశారు.

### ధృవపడని ఆందోళనకర వార్త

ఈ వివాదపు క్రమంలో కొన్ని ధృవపడని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఎస్ఓపి నిబంధనల ప్రకారం నర్సరీలో ఒక మొక్క 14మాసాలకు మించి పెరగకూడదని తెలుస్తుండగా, రాష్ట్రంలోని కొన్ని నర్సరీల్లో 40మాసాల వయసు కూడా ఉన్నదని చెబుతున్నారు. ఇది ఎంతవరకూ నిజమో రికార్డుల్లోకి వెళ్ళి తొంగిచూస్తే తప్ప తెలియదు. మరీ ఇంతగా కట్టుతప్పుతారా అనేది నిజంగా ప్రశ్నార్ధకమే. ఇది నిజం కాకపోతే బావుండుననే అందరూ ఆశిస్తున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలను కోరడం జరుగుతుంది. ఐతే ఇప్పటికే అనేక దరఖాస్తులు అక్కడ పెండింగ్‌లో ఉన్నాయి. అప్పారావుపేట ఫ్యాక్టలోని 60-90టన్నుల ఎక్స్‌పాన్షన్ కాంట్రాక్ట్ అగ్రిమెంట్ ప్రతి కావాలని అడిగాం. స్పదించలేదు. నిర్ణీత గడువు తర్వాత ఛీఫ్‌సెక్రటరీకి నివేదించడం జరుగుతుంది. అదే విధంగా సిద్దిపేట ప్రాంతంలో "అప్‌రూటింగ్" అలానే కన్మనూర్ నర్సరీ నుంచి జరిగిన విక్రయాలు, కొన్ని ప్రైవేటు కంపెనీలు నేటికీ నర్సరీలు పెట్టకపోవడం వంటి అనేక అంశాలపై లోతైన కథనాలను అందించడం జరుగుతుంది.

### సిబ్బంది నియామకానికి ఎండి కసరత్తు

ఐతే ఈ అనర్ధాలన్నింటికీ సిబ్బంది కొరతే మూలమని గ్రహించిన టిఎస్ ఆయిల్‌ఫెడ్ ఎండి యాసిన్‌బాషా ఆ వైపుగా దిద్దుబాటు చర్యలను వేగవంతం చేసినట్లు తెలుస్తున్నది. ఇటీవల జరిగిన ఒక ఉన్నతస్థాయి సమీక్షలో కూడా ఆమె ఇదేవిషయాన్ని ప్రధానంగా ప్రస్తావించి నర్సరీల నిర్వహణతో పాటు ఆయిల్‌ఫెడ్‌ని కూడా సక్రమమార్గంలో నడిపించేందుకు అనేక చర్యలు చేపట్టినట్లు చెబుతున్నారు.

## ఏసీబీకి చిక్కిన రేంజర్, బీట్ ఆఫీసర్..

మరి కొంతమంది మాత్రం క్షమించడం లేదు.. అధికారులు పెడుతున్న ఇబ్బందులను భరించలేక నేరుగా ఏసీబీ అధికారులను ఆశ్రయిస్తున్నారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండలంలోని కొమరారం అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో ఇద్దరు అవినీతి అధికారులు ఓ కాంట్రాక్టర్ నుండి రూ.30,000లు లంచం తీసుకుంటు మంగళవారం ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. బోయి తండా గ్రామపంచాయతీ లోని స్మశాన వాటికకు గ్రావెల్ అవసరం ఉండగా అక్కడి రేంజర్ రెంటాల ఉదయ్ కుమార్, మాణిక్యారం బీట్ ఆఫీసర్ నూనావత్ హరిలాల్ ను కాంట్రాక్టర్ సంప్రదించాడు. స్మశాన వాటికకు సమీపంలోని పట్టా భూమి నుండి గ్రావెల్ తోలుకునేందుకు ముందుగా 20 వేల రూపాయలు ఇచ్చినట్లు తెలిసింది. గ్రావెల్ తోలుతున్న క్రమంలో అటవీశాఖ సిబ్బంది వచ్చి జెసిబి, ట్రాక్టర్ ను అటవీశాఖ కార్యాలయానికి తీసుకెళ్లారు. వాటిని విడిచి పెట్టేందుకు 15 వేల రూపాయలు లంచం తీసుకొన్నారు. అయితే మరల గ్రావెల్ తోలుకోవాల్సి వస్తే మరో 50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ అంత ఇచ్చుకోలేమని 30 వేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ముందుగా మాట్లాడుకున్న దానికి విరుద్ధంగా అధికారులు వ్యవహరించడంతో విధిలేని పరిస్థితుల్లో ఏసీబీని ఆశ్రయించినట్లు బాధితుడు తెలిపాడు. వర్షాకాలం వస్తే మృతదేహాలను స్మశాన వాటికకు తీసుకెళ్లడం తీవ్ర ఇబ్బందిగా ఉందని స్థానికులు తెలుపుతున్నారు. దాంతోపాటు రైతులు పండించిన పంటలను గ్రామాలకు చేర్చాలన్నా కూడా సరిగా రోడ్డు లేదు. దీంతో రోడ్డు నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తే ఫారెస్ట్ అధికారులు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు.

### లంచం అడిగితే సమాచారం ఇవ్వండి..

ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1064, డి.ఎస్.పి 9154 388981 కు సమాచారం ఇవ్వాలని ఎసిబి డి ఎస్ పి వై. రమేష్ కోరారు. ఏసీబీకి ఫిర్యాదు చేసిన వారి వివరాలను రహస్యంగా ఉంచుతామన్నారు. ఏసీబీ ని ఆశ్రయించిన వ్యక్తికి సంబంధించిన పని చట్టబద్ధమైతే సంబంధిత అధికారులతో మాట్లాడి పని పూర్తి చేయిస్తామన్నారు.

# కొత్తగూడెంలో కోలిండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

- ఈ నెల 22, 23 తేదీల్లో సింగరేణి ఆతిథ్యం
- హాజరుకానున్న 320 మంది క్రీడాకారులు...

**అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం - విలేఖరుల సమావేశంలో జీఎం పర్సనల్ కవితా నాయుడు**

కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త: ఈ ఏడాది జరిగే కోలిండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కొత్తగూడెం ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ నెల 22, 23 తేదీల్లో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లోఈ పోటీలు జరగనున్నాయని, మొత్తం 320 మంది క్రీడాకారులు పాల్గొంటారని జీఎం పర్సనల్ కవిత నాయుడు చెప్పారు. హెడ్డాఫీస్‌లోని హెచ్ఆర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె వివరాలను వెల్లడించారు. మొత్తం 10 కంపెనీల నుంచి



క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు. భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ - ధన్బాద్ (బీసీసీఎల్), కోల్ ఇండియా లిమిటెడ్ - కోల్‌కత్తా (సీఐఎల్), సెంట్రల్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ - రాంచి (సీసీఎల్), సెంట్రల్ మైన్ ప్లానింగ్ అండ్ డిజైనింగ్ ఇనిస్టిట్యూట్ లిమిటెడ్ - రాంచి (సీఎంపీడీఐఎల్), ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ - సాంక్టోరియా (ఈసీఎల్), నార్తర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ - సింగ్రౌలి (ఎన్‌సీఎల్), సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ - బిలాస్పూర్ (ఎస్ఈసీఎల్), మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ - సంబల్పూర్ (ఎంసీఎల్), వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ - నాగ్పూర్ (డబ్ల్యూసీఎల్), సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ - కొత్తగూడెం (ఎస్‌సీసీఎల్) సంస్థలు ఈ పోటీల్లో తలపడనున్నాయి. మహిళా క్రీడాకారులకు కొత్తగూడెం బస్టాండ్ సమీపంలోని ట్రాన్సిట్ గెస్ట్ హౌస్‌లో, పురుష అభ్యర్థులకు కొత్తగూడెంలోని వివిధ లాడ్జీల్లో, అధికారులకు రుద్రంపూర్‌లోని వీవీకే గెస్ట్‌హౌస్‌లో బస ఏర్పాటు చేయడం జరిగిందని, కొత్తగూడెం సీఈఆర్ క్లబ్‌లో ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి డిన్నర్ ఇలా ఆయా ప్రాంతాల వారికి వారి అభిరుచులకు తగ్గట్టుగా మెనూ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ క్రీడా పోటీలను విజయవంతం చేయడానికి సివిల్, ఎలక్ట్రికల్ విభాగాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో డీజీఎంలు రాజేంద్రప్రసాద్, అజయ్‌కుమార్, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త: రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ... వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు



తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జడ్పీ సీఈవో నాగలక్ష్మి మరియు జిల్లా అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మిషన్ భగీరథ ఈ ఈ లు తిరుమలేష్, నళిని,జిల్లా విద్యుత్ శాఖ అధికారి జి. మహేందర్ , నీటి పారుదల శాఖ ఈ ఈ రాంప్రసాద్, పౌర సరఫరాల శాఖల అధికారులు త్రినాధ్ బాబు, రుక్మిణి, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన స్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

రుద్రంపూర్, ప్రభాతవార్త: ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు జి.సంజీవ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టియుసి, అధినాయకత్వం సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియాలోని నాయకులతో కలిసి హెడ్ఆఫీస్ ఎదురుగా ఉన్న జ్యోతి అనాథ వృద్ధుల ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనాధ వికలాంగుల వృద్ధులతో కలిసి పండ్లు ,దుస్తులు, అన్నదాన కార్యక్రమం నిర్వహించడమైనది, వక్తలు మాట్లాడుతూ... ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఇంట్యాక్) అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవ రెడ్డి 96వ పుట్టినరోజు



సందర్భంగా డాక్టర్ జి.సంజీవ రెడ్డి కార్మికుల హక్కుల కోసం కృషి చేశారన్నారు. ఆయన దార్శనికత. ఆలోచనా విధానాలు ఇప్పటికీ యూనియన్ల వైపు ఉన్నాయని, ట్రేడ్ యూనియన్ నాయకుడిగా ఆయన 75 సంవత్సరాలకు పైగా చేసిన కెరీర్‌ను వక్తలు గుర్తుచేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరావు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బుడిగ రాజేశ్వరరావు, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎస్.కె గౌస్ బ్రాంచ్ సెక్రెటరీ సైమన్, క్రాంతి కుమార్, విప్లవ కుమార్, జిదుల రాజేశ్వరరావు, పోశం శ్రీనివాస్ ,కొమరయ్య, ఎన్ రామారావు ఫిట్ కార్యదర్శులు చిలక రాజయ్య, గోపు కుమార్ స్వామి, ఎండి సత్తార్ పాష, కే నట్రాజ్, సిహెచ్.సాగర్, పి. నాగేశ్వరరావు, నాయకులు సీతారామరాజు, కోటేశ్వరరావు,భరత్, నాగ మోహన్, శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల కుమార్, దుర్గ ప్రసాద్,కట్ట నరసింహారావు, జాడి ప్రసాద్, విజయ్ కుమార్, రామారావు, డేవిడ్ రాజ్, దినేష్, కవిరాజ్, నరసింహరాజు, రామవరం రెడ్డి, రెహమాన్, శ్యామ్ ,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## టీబీ వ్యాధిపై అవగాహన

కల్లూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల వాచ్యానాయక్ తండా గ్రామపంచాయితీలో టీబీ వ్యాధిపై అవగాహన నిర్వహించి, టీబీ వ్యాధి లక్షణాలున్న వారి నుంచి కల్లె నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీబీ నోడల్ పర్సన్ శ్రీకర్ మాట్లాడుతూ చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి గ్రామపంచాయితీని టిబి ఫ్రీ పంచాయితీగా మార్చడం కోసం టిబి నిర్మూలన విభాగంలోని టీబీ చికిత్స సూపర్‌వైజర్ వై. సురేష్, ల్యాబ్ సూపర్‌వైజర్ సంజీవ్‌కుమార్, నర్సింగ్ ఆఫీసర్ పదా, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ



ఆళ్లపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

మండల కేంద్రంలో మైలారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జోగా రాంబాబు చేతుల మీదుగా విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటుగా ఉల్లాస ఉత్సాహంగా ఉండటానికి క్రీడలలో రాణించడానికి స్ఫూర్తిదాయకంగా ముందుకు వెళ్లడానికి క్రీడల పై అవగాహన కల్పించడం జరిగింద ని గిరిజన సమీకృత అభివృద్ధి సంస్థ ఎంతో ఖర్చు పెట్టి ఈ దుస్తులను మీకు అందించడం జరుగిందని విద్యార్థులు విద్యార్థునులుమీరు క్రీడలలో పాల్గొని ముందుకు వెళ్లాలని గిరిజన సమీకృత అభివృద్ధి సంస్థ నుంచి వచ్చే వసతులు మీకు అందుతాయని వారన్నారు.ప్రత్యేకంగా ఐటీడీఏ పీఓ. వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి కుమార్ రాజా మరియు విద్యార్థులు విద్యార్థునులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీఎన్నికల ప్రచారం



తల్లాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారం మండల కేంద్రమైన తల్లాడలో ప్రారంభించారు. బిజెపి తల్లాడ మండల అధ్యక్షుడు నాగులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి. రమేష్, పుల్లారావు యాదవ్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లాడలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దామోదర ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీరరాజు, నాయుడు, రాఘవరావు, మిత్రా, మట్టా ప్రసాద్, సాయిచంద్, కృష్ణారావు, పులి వెంకటేశ్వర్లు, రాయల రమేష్, చౌడ నాగేశ్వరరావు, కటికి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిహెచ్ఆర్ మండల అధ్యక్షులుగా ఎస్. నాగేశ్వరరావు

కల్లూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



మండల అఖిల భారత మానవ హక్కుల పరిషత్ అధ్యక్షునిగా సాతునూరు నాగేశ్వరరావు ఎంపికైనట్లు ఉమ్మడి జిల్లా మానవ హక్కుల పరిషత్ అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరావు నియామక పత్రాన్ని అందజేశారు. కాటుకూరి రత్న తారక రాజన్న వినుకొండ శ్రీనివాసరావులు మాట్లాడుతూ కల్లూరు మండలంలో ఉన్న మానవ హక్కుల పట్ల అవగాహన సదస్సులు, అవగాహన కార్యక్రమాలు, చైతన్య సదస్సులు నిర్వహించి, మానవ హక్కులకు సంబంధించిన పరిరక్షణ విస్తృత స్థాయిలో ప్రజలకు వివరించేందుకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీనివాసరావు తెలిపారు. త్వరలో ఉమ్మడి జిల్లాలో అన్ని మండలాలలో కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కల్లూరు మండల కమిటి అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ అధ్యక్ష పదవికి న్యాయం చేసి ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కటుకూరి రత్న తారక రాజన్న, ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# తెదేపా సభ్యత్వాల నమోదులో నాలుగో స్థానంలో నిలిచిన మాధవలత

సారపాక, ప్రభాతవార్త:

2025-2026 సంవత్సరానికి తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో భాగంగా తన ఐడి నెంబర్ 1139 క్రింద పినపాక నియోజకవర్గ పరిధిలో 8000 పై చిలుకు సభ్యత్వాలు నమోదు చేసి నియోజకవర్గ సభ్యత్వాలలో రాష్ట్రంలో నాలుగో స్థానంలో ఉన్నట్లు పినపాక నియోజకవర్గ మాజీ ఇంచార్జి తాతా మాధవి లత అన్నారు. పినపాక నియోజకవర్గ పరిధిలో సభ్యత్వ నమోదులో చురకైన పాత్ర పోషించినందుకు గాను, సభ్యత్వ నమోదుకు ఓ మహిళ ప్రేరణగా నిలిచినందుకు గాను మంగళవారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో పొలిట్ బ్యూరో సభ్యులు బక్కినా నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ జాతీయ అధికారు ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు బంటు వెంకటేశ్వరరావు తోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మిర్చి రైతులను ఆదుకోవాలి -సిపిఎం

సారపాక, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం మిర్చి రైతులను ఆదుకోవాలని సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిర్చి క్వింటాకు కనీసం మద్దతు ధర రూ.25 వేలు ఉండాలని,లేదంటే రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాదని ఎకరానికి లక్ష చొప్పున పెట్టుబడి పెట్టడం జరుగుతుందని,కావున ప్రభుత్వం వెంటనే మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతులు మద్దతు ధర వచ్చే అంతవరకు మిర్చి రైతులు ఆందోళన పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు.

# పోటు రంగారావు కు అభినందనలు తెలియజేసిన టీటీడీపీ

సారపాక, ప్రభాతవార్త :

ఇటీవల ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో తెలంగాణ నుండి అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేసిన టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావును మంగళవారం తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నరసింహారావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అరవింద్ కుమార్ గౌడ్ తదితరులు ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ నందు జరిగిన కార్యక్రమంలో అభినందనలు తెలియజేస్తూ మెమెంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య , పినపాక తెలుగుదేశం పార్టీ నాయకులు వట్టమ్ నారాయణ దొర, వాసిరెడ్డి చలపతిరావు, నాయకులు పాల్గొన్నారు.



# ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి -డా.ఏ. లోకేష్

## -మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## రూ.23వేల ఆర్థిక సహాయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణం ఆదర్శనగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని గుండిపూడి ఛార్మిల అనే విద్యార్థిని జూనియర్ కళాశాలలో బైపిసి మొదటి సంవత్సరం చదువుతుంది. బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. గత కొంతకాలంగా తల్లిదండ్రుల యొక్క ఆరోగ్యం బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో విద్యార్థి యొక్క ంవు కష్టంగా మారడంతో పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ సురక్ష హాస్పిటల్ డైరెక్టర్ ప్రముఖ క్రిటికల్ వైద్య నిపుణులు డాక్టర్ అక్కినేని లోకేష్ చేతుల మీదుగా పేద విద్యార్థినికి రూ.23వేలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అక్కినేని లోకేష్ మాట్లాడుతూ .. ఇష్టంతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి సహాయం చేసిన ట్రస్ట్‌ను అభినందించారు. అలాగే ఆర్థిక సహాయం అందించిన ఎస్ఎల్‌బీటీ పెయింట్స్ యజమానులు సెట్టి వేణు రాజ్, వీ.వీ. సూర్య తేజ , అబ్దుల్ ఊఫర్ లను , ట్రస్ట్ సభ్యులను అభినందించారు.కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి, ట్రస్టు నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, కోమటిరెడ్డి చైతన్య,రి.నాగరాజు బూరం నవీన్ , ఎడ్విన్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిప్రమాద బాధితులకు అలీంఖాన్ చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

రెండు రోజుల క్రితం పెద్ద నల్లబల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో కాలిపోయిన కణితి. నాగమణి,అనిరెడ్డి వెంకన్న,భూక్య లక్ష్మణ్, కుటుంబ సభ్యుల వివరాలు మట్టా శివాజీ ద్వారా తెలుసుకొని ఎండీ అలిమ్ ఖాన్ మంగళవారం వారి కుటుంబాలను పరామర్శించి నిత్యవసర సరుకులు, దుప్పట్లు, బట్టలు, గిన్నెలు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో మట్టా శివాజీ,మట్టా శేఖర్ బాబు, పుట్ట శ్రీరామ్మూర్తి, కళాయి, పూసం దాసు,మట్టా కృష్ణ, తెల్లం రాజు, పాయం రాజేష్,మట్టా నరేంద్ర, తుర్రం రాజేష్, పాయం లక్ష్మీనారాయణ, తుర్రం కోటేష్, మట్టా రాజు,తుర్రం జయరావు, మడకం. నాగేశ్వరరావు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ సేవాలాల్ కమిటీ ఆధ్వర్యంలో బంజారాలా ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సారపాక గ్రామ పంచాయతీ కార్యదర్శి కంది మహేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ... శ్రీ సంత్ సేవాలాల్ బంజారా జాతికి చేసిన సేవలను కొనియాడారు. సంత్ సేవాలాల్ మార్గంలో మన మందరం నడవాలని అన్నారు. తండా నాయక్ కిషన్ నాయక్, కార్భారి బాణోతు భావ్ సింగ్ చేతులు మీదుగా భోగ్ భండారో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భార్మావత్ కిషన్ నాయక్, బానోత్ బౌసింగ్, లావుడియ హర్జ, అంగోత్ హేమ్లు , బర్మావత్ హనుమా,భూక్యా బాలకృష్ణ బానోత్ శ్రీను, మూడ్ శ్రీను, భూక్యా భీమ్లు, బర్మవత్ నాగేష్ కృష్ణ, నవీన్, హతిరం, సక్రు, హరికృష్ణ,రాయుడు, బద్రు, అశోక్, సురేష్,రవి, రమేష్, సురేష్,రాధ కృష్ణ,బాలాజీ, అఖిల్, శేఖర్,వంశీ, కార్తీక్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.




# వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి

## -ఎస్సై గణేష్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని దుమ్ముగూడెం ఎస్సై పి.గణేష్ అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని చిన్ననల్లబల్లి గ్రామ శివారులోని ప్రధాన రహదారిలో ఎస్సై తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ అనుమాదాస్పద వ్యక్తులు విచారించి సరైన పత్రాలు లేని వాహనదారులను హెచ్చరిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గణేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, వాహనానికి ఇన్సూరెన్స్ లైసెన్సు కలిగి ఉండాలని సూచించారు మద్యం తాగి ఎవరైనా వాహనాలు నడిపితే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సరైన పత్రాలు లేని వాహనాలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలలో దుమ్ముగూడెం పోలీసులు, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



# కామ్రేడ్ బండారు తులసికు సీపీయం ఘననివాళి

భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

మహిళా శాఖ కార్యదర్శి, ఐద్వా నాయకులు అమరజీవి కామ్రేడ్ బండారు తులసి 8వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన మంగళవారం పట్టణంలోని గొల్లబజార్‌లో జరిగింది. ముందుగా ఆమె చిత్రపటానికి పార్టీ శ్రేణులు, మహిళా నాయకురాళ్లు పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఆమె పార్టీకు చేసిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ... ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను కదిలించి ప్రజా పోరాటాలు నిర్మించడమే అమరజీవి కామ్రేడ్ బండారు తులసికిచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్,సీనియర్ నాయకులు ఎలమంచి రవికుమార్, జి ఎస్ శంకర్రావు, ఎంబి నర్సారెడ్డి, ఐద్వా జిల్లా నాయకులు ఎన్ .లీలావతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే. బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, సీనియర్ నాయకులు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పి. సంతోష్ కుమార్, పట్టణ నాయకులు ఎం.వి.ఎస్. నారాయణ, జీవనజ్యోతి, కోరాడ శ్రీనివాస్, అజయ్ కుమార్, భూపేందర్, ఐద్వా నాయకులు పూర్ణ, ఏజే గౌతమి, నాగలక్ష్మి, రాధా, సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

## కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:

పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకాలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ భవన్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. కేవలం పదవ తరగతి మాత్రమే ప్రామాణికంగా తీసుకోరాదని, పదవ తరగతి అనేది ఒక మెట్టు మాత్రమే పదవ తరగతి తర్వాత అనేక కోర్సులు చేయాలని అన్నారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకోవచ్చని అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఎన్నో ఆటుపోట్లు





ఎదుర్కొన్నానని, పదవ తరగతి చదువుకునేటప్పుడు ఒక మంచి ఇంజనీర్ అవుదామని అనుకున్నాను, తర్వాత నా లక్ష్యాలను మార్చుకొని పట్టుదలతో చదివి ఐఏఎస్ సాధించానని తన అనుభవాన్ని విద్యార్థులతో కలెక్టర్ పంచుకున్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు మరియు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ హవర్స్, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను నియమించి నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు టీవీ, ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులు పై ప్రత్యేక దృష్టి సాధించాలని, హాస్టల్లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్లు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ లు సైదులు, నాగరాజు శేఖర్, నాగరాజు, విజయ భాస్కర్, శ్యాం చందర్ రావు లు విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో వివిధ సబ్జెక్టుల్లో మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని అనసూర్య, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు హనుమంతరావు, సునీత, హెచ్ డబ్ల్యు ఓ లు గజ్వేల్ శ్రీనివాస్, పద్మావతి, శశిరేఖ, కౌసల్య,రామ నరసయ్య, స్వప్న, కార్యాలయ సిబ్బంది నరసింహారావు, పార్వతి శశికళ, హేమంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ అధునాతన భవనం ఆకట్టుకునేలా ఉంది

కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:

గ్రంథాలయం కోసం ఏర్పాటు చేసిన నూతన భవనం కార్పొరేట్ స్థాయిలో ఆకట్టుకునేలా ఉందని విద్యానగర్ కాలనీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు, కార్యదర్శి సురేష్ కుమార్ అన్నారు. మంగళవారం నూతన గ్రంథాలయ భవనాన్ని సందర్శించిన వారు అందుబాటులోనికి తెచ్చిన సదుపాయాలు సౌకర్యాలపై స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వపరంగా కార్పొరేట్ స్థాయిలో చక్కటి వాతావరణం ఆహ్లాదకరమైన పరిస్థితుల నడుమ గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ నూతన భవనం లోని ఏర్పాట్లను చూస్తుంటే ఇది



నిజంగా ప్రభుత్వ కార్యాలయమైన అనే అనుమానాలు వ్యక్తం కాక మానవని చెప్పారు. ఇక్కడున్న సదుపాయాలను చూస్తుంటే వేరే రేంజ్ లో ఉన్నాయని, విద్యార్థులు కూర్చుని చదువుకునేందుకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులోకి తేవడం గమనార్హం అని చెప్పారు. గ్రంథ పాలకురాలుగా పనిచేస్తున్న మణి మృదుల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి అనునిత్యం అందుబాటులో ఉంటూ సహకారం అందిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ మధ్యకాలంలో గ్రంథాలయం పై ఆధారపడి చదివిన అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం వెనుక గ్రంథ పాలకురాలి కృషి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుందని తెలిపారు. గతంలో మాదిరిగానే నూతన గ్రంథాలయానికి కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, పోటీ పరీక్షలకు సిద్ధపడే వారికి విశ్రాంత ఉద్యోగుల తరఫున సహకరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి కేశవరావు, రాములు, శివరామకృష్ణ, గురుమూర్తి, సాంబయ్య, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగానికి కీలక పాత్ర

### - క్రిటికల్ మినరల్స్ మైనింగ్‌లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం
### - ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:

మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని... ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో



బొగ్గు, ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని, రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్‌కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో "ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్ – 2047 వైపు ముందడుగు" అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్లో విస్తృతంగా ఉపయోగించుకోవాలన్నారు. అక్రమ మైనింగ్ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు. ఈ సదస్సులో ఎన్ఎండీసీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్), ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ఎల్‌సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కాంట్రాక్టు కార్మికుల సీఎంపీఎఫ్‌ను వెంటనే అప్‌డేట్ చేయాలి




కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్‌ను 2024 సంవత్సరం మార్చి వరకు అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ పాసుబుక్కులను ఇవ్వాలని, సీఎంపిఎఫ్‌ను ఆన్లైన్ చేయాలని, సీఎం పీఎఫ్ లో కాంట్రాక్ట్ కార్మికులకు లోన్ సౌకర్యం కల్పించాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు సిఎంపీఎఫ్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. మంగళవారం నాడు కొత్తగూడెం సీఎం పిఎఫ్ రీజియన్ కార్యాలయం వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి రీజినల్ కమిషనర్ ఎం.కనకమ్మకువినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కేడబ్ల్యూ కిష్టాఫర్‌లు ఈ ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ.. సింగరేణిలో ప్రతినెల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల నుండి సీఎం పిఎఫ్ కు డబ్బులు కట్ అవుతున్నప్పటికీ ఎప్పటికప్పుడు వాటి వివరాలను కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేయడంలో సీఎం పీఎఫ్ సంస్థ వారు మరియు సింగరేణి అధికారులు వైఫల్యం చెందుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం చంద్రశేఖర్,సురేష్, సంజీవరావు, రమణ, వినోద్, ఏసు, వెంకటలక్ష్మి, వాసవి, శ్రీను, నిర్మల, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నుమాయిష్‌లో సింగరేణి సేవా సమితి స్టాల్ కు ద్వితీయ బహుమతి

కొత్తగూడెం, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:



2025 హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్)లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్.. స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్కు ద్వితీయ బహుమతి లభించింది. నుమాయిష్ లో మొత్తం 2200కు పైగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయగా ఇందులో ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్కు బహుమతి లభించింది. సోమవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. స్టాల్ డెకరేషన్, వస్తు విక్రయాలు జరుగుతున్న తీరు, సందర్శకుల అభిప్రాయాలు తదితర అంశాలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ఉత్తమ స్టాల్స్‌ను ఎంపిక చేసినట్లు సొసైటీ నిర్వాహకులు వెల్లడించారు. నుమాంఇష్ లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ (మార్కెటింగ్), జీఎం(కో ఆర్డినేషన్), సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎస్డి.ఎం.సుభానీ, పీఆర్వో , సేవా సమితి కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్‌లు సీఎండీ ఎన్.బలరామ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... సింగరేణి స్టాల్‌కు బహుమతి ద్వారా గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ మహిళల స్వయం ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణలు అందజేస్తున్నామన్నారు. అలాగే స్వయంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్న మహిళల వస్తువులను విక్రయించేందుకు వీలుగా హైదరాబాద్ నుమాయిష్ లో ప్రతీ ఏటా స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తమకు గత 20 ఏళ్లుగా నుమాయిష్ లో స్టాల్స్, హైదరాబాద్ లో వసతి ఏర్పాటు చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సేవా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో

# టాలెంట్ మెరుగుపడేలా విద్యను బోధించాలి



*చంద్రుగొండ ప్రభాతవార్త*

మండల పరిధిలోని తిప్పనపల్లి తండాలో ఉన్న ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన ప్రాథమిక పాఠశాలను, చంద్రుగొండ లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం ఐటీడీఏ పీవో రాహుల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా తిప్పనపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించి పలు రికార్డ్ లను పరిశీలించారు.



విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీ లించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యా యులు ప్రత్యేక శ్రద్ధ, గౌరవ, తీసుకొని విద్యా బోధన చేయాలన్నారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలన్నారు. అక్కడినుండి చంద్రుగొండ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలకు చేరుకొని పాఠశాల భవనాన్ని పరిశీలించారు. పాఠశాల స్లాబ్ పూర్తిగా పాడై పెచ్చులు ఊడి పడుతున్న దృశ్యాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. వెంటనే అధికారులకు తాత్కాలిక మరమ్మత్తులు చేయించేందుకు నివేదిక తయారు చేయాలని ఆదేశించారు అనంతరం విద్యార్థుల వద్దకు వెళ్లి ఉపాధ్యాయుడిగా మారి కొన్ని ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. ఇటీవల ఆయన స్వయంగా తయారు చేసిన ఉద్దీపకం పుస్తకాన్ని విద్యార్థులకు ఇచ్చి రాయించాలన్నారు. ఒకటి నుండి 5వ తరగతి లోపు విద్యార్థులకు ఇంగ్లీషు తెలుగులో రాయడం చదవటంతో పాటు గణితం పై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం విద్యార్థినిల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సరిపడా బాత్రూములు లేవని ఆయన దృష్టికి తీసుకెళ్లగా వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని అక్కడే ఉన్న అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ హెచ్ఎం ఎం బద్రు, ఐటీడీఏ చంద్రమోహన్, ఉపాధ్యాయులు వీరన్న, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# అధికారిక సేవాలాల్ జయంతి వేడుక జయప్రదం చేయండి

**- నేడు ఇల్లెందు క్రాస్‌రోడ్ హరిత కన్వెన్షన్ హాల్‌లో భోగ్‌బండారో**



*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద ఉన్న హరిత హోటల్ ప్రాంగణంలో జరిగే శ్రీశ్రీశ్రీ సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలకు బంజారా జాతి బిడ్డలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘ గిరిజన నాయకులు ప్రజా సంఘాల ఉద్యమకారులు ఉద్యోగులు విద్యార్థులు మేధావులు, సంత్ శ్రీ సాధువులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ సమాజ శ్రేయస్సు కోసం చూపించిన మార్గం ఆదర్శనీయం అని, ఆ మహనియుడి 286వ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా ఉన్నతాధికారులు గిరిజన సంఘాల నాయకులు హాజరవుతున్నారు. ఈ కార్యక్రమంలో భూక్యా శ్రీనివాస్. భూక్యా రాంబాబు. రమేష్ రాథోడ్. భానోత్ మోహన్. రమేష్ నాయక్ జర్పుల ఉపేందర్. బానోత్ సక్రు. శివ. గుగులోత్ బద్రు. మాలోత్ రామనాథం. ఉపేందర్. బట్టు ఉషన్. అంగోత్ నగేష్. దుర్గాప్రసాద్. బానోత్ పరశురాం. బానోత్ భరత్. భూక్యా వంశీకృష్ణ. భుక్య లక్పతి. పాల్గొన్నారు.

## మండలంలో ఆబ్కారి శాఖ అధికారులు తనిఖీలు





*చంద్రుగొండ ప్రభాతవార్త*

మండల పరిధిలో ఉన్న పలు గ్రామాల్లో ఆబ్కారి శాఖ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మంగళవారం సాధారణ తనిఖీల్లో భాగంగా కొత్తగూడెం ఆబ్కారి శాఖ అధికారులు ఆబ్కారి ఎస్సై మాలోత్ భాషా ఆధ్వర్యంలో మండల పరిధిలోని తుంగారం, టేకుల బంజర, సుంకర బంజర, పోకలగూడెం, గ్రామాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాధారణ తనిఖీలో భాగంగా చంద్రుగొండ మండలంలో తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు.. ప్రభుత్వం నిషేధించిన సారాయిని ఎవరైనా తయారుచేసిన విక్రయించిన అట్టి వారిపై బైండోవర్ కేసులతోపాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా మీ ప్రాంతాల్లో సారాయి విక్రయించిన తయారుచేసిన వెంటనే ఆబ్కారి శాఖ అధికారులకు తెలియజేయాలన్నారు. తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. మనుషుల ప్రాణాలను బలిగొనే సారాయికి ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారి హెడ్ కానిస్టేబుల్స్ ముత్తయ్య, ప్రకాష్ రావు, కానిస్టేబుల్స్ రామారావు, కిరణ్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహశీల్దార్

*చంద్రుగొండ ప్రభాతవార్త*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని మంగళవారం తహశీల్దార్ బి సంధ్యారాణి పరిశీలించారు. ముందుగా పోలింగ్ బూత్ లో విద్యుత్ లైట్లు, ఫ్యాన్ సదుపాయాన్ని పరిశీలించారు. అలాగే ఓటర్లకు మంచినీటి సౌకర్యం తలెత్తకుండా ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈనెల 27వ తేదీన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 83వ పోలింగ్ బూత్ ను సందర్శించడం జరిగిందన్నారు. ఈ పోలింగ్ ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రం వద్ద, టెంట్, మంచినీటి సదుపాయం, హెల్త్ క్యాంపు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్బర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడం యువత బాధ్యత

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండేషన్ 9వ వార్షికోత్సవం



సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫౌండేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఫౌండేషన్ వారు చేపడుతున్న వివిధ సేవలను తెలుసుకొని ఫౌండేషన్ నిర్వాహకులను ప్రశంసించారు.



ప్రతి ఇంట్లో రక్త దాతలను తయారు చేయాలనీ, బ్లడ్ కావాలనే పేషెంట్ సైడ్ వారితో ఏదైనా బ్లడ్ గ్రూప్ ముగ్గురు చే డొనేట్ చేయించడం ఓ అద్భుతమని, తలసేమియా పిల్లలకు, ప్రమాద బాధితులకు, గర్భిణీ స్త్రీలకు సకాలంలో బ్లడ్ అందేలా యువత బాధ్యతగా తీసుకొని ముందుకు రావాలని కోరారు. ఫౌండేషన్ వార్షికోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ జె. బాలు, ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి. నరేష్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ టీ. శ్రీరామ్ కుమార్ పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో బాగా చదివి మంచి జీపీఏ సాధించాలని కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ , ఉపాధ్యాయులు,బాలాజీ, బానోత్ హరి ఫిజికల్ డైరెక్టర్, గుగులోత్ హరిసింగ్,నునవత్ బిక్ష , సాగర్ , మహమ్మద్ లాల్, నాగభూషణం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# వికలాంగుల కాలనీల్లో పారిశుధ్య పనులు





*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని వికలాంగుల కాలనీలో పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ సుజాత దగ్గరుండి పరిశీలించారు. మంగళవారం ఆమె వార్డుల్లో పర్యటించారు. అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి ప్రజలకు తగు సూచనలు చేశారు. సిబ్బంది పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహించకూడదని చెప్పారు. సైడ్ కాలువల్లో చెత్త వేయవద్దని ప్రజలకు చెప్పారు. మురుగునీరు నిల్వ ఉండకుండా శుభ్రం చేయించారు.

# అనుబోస్ కాలేజీలో కమ్యూనికేషన్ స్కిల్స్‌పై శిక్షణ తరగతులు



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:*

స్థానిక పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న బీటెక్ విద్యార్థినులకు తెలంగాణ టాస్క్ ఆధ్వర్యంలో ఈ నెల 17, 18 తేదీల్లో కమ్యూనికేషన్స్ స్కిల్స్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షనను నిర్వహించేందుకు టాస్క్ రీసోర్స్ పర్సన్ ఆంటోని మాట్లాడుతూ.. కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు నిర్వహించే నియామక ప్రక్రియలో కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రాధాన్యతను వివరించారు. కళాశాల చైర్మన్ భరత్‌కృష్ణ, సెక్రటరీ అవని, డైరెక్టర్ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత సౌర విద్యుత్ ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**బోనకల్. ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రావినూతల గ్రామంలో విద్యుత్ శాఖ వారు విద్యుత్ వినియోగదారులకు సౌర విద్యుత్ వల్ల ప్రయోజనాలు తెలియజేస్తూ మండలంలోని ప్రతి ఒక్క గ్రామానికి ప్రతి ఒక్క ఇంటికి, వ్యవసాయ మోటార్లకు ఉచిత సౌర విద్యుత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవలని విద్యుత్ మీటర్ ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయం మోటర్ ఉన్న ప్రతి ఒక్కరు తమ ఆధార్ కార్డులు ఫోన్ నెంబరు కరెంట్ బిల్లు వ్యవసాయ మోటార్ బిల్లు వ్యవసాయం భూమి యొక్క సర్వే నెంబరు



విద్యుత్ శాఖ వారు వచ్చినప్పుడు వారికి ఇచ్చి సహకరించగలరని విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ బండి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కిరణ్ కుమార్ బోనకల్ విద్యుత్ శాఖ ఏఐ టి మనోహార్ లైన్స్పెక్టర్ లు జి.నరసింహారెడ్డి,పుట్టా. రవి కిరణ్ అక్కిసెట్టి వెంకటేశ్వర్లు లైన్మెన్లు ఎండి జమీర్ పాషా, కె నాగరాజు, అసిస్టెంట్ లైన్మెన్లు పాత కోటి అర్జున్, పసుపులేటి రమేష్, ముత్తినేని క్రాంతి కుమార్, అనిమల్స్ పోతురాజు తిరుపతిరావు, నంద్రు సురేష్ బాబు, తగరం రమేష్, గ్రామ ప్రజలు వట్టికొండ రామకృష్ణ,కొమ్మినేని ఉపేంద్ర, బోయినపల్లి రామయ్య, ఎస్ కే జానీ, ఎర్రగాన్ నాగేశ్వరరావు, మరిది పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితున్ని పరామర్శించిన ఈటల



**బోనకల్, ప్రభాతవార్త :**
ఇటీవలి కాలంలో బోనకల్ మండల కేంద్రాలు బైకును కారు ఢీ కొట్టిన సందర్భంలో బైక్ పై వెళ్తున్న గుగులోతు వసంత్రావుకు తీవ్ర గాయాలు అయ్యి ఖమ్మం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. గుగులోతు వసంతరావు ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షుడు గుగులోతు నాగేశ్వరావు కు సోదరుడు కావడంతో మంగళవారం ఖమ్మం జిల్లాకు వచ్చిన భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్గిరి లోక్సభ సభ్యుడు ఈటల రాజేందర్ ఆసుపత్రికి వెళ్లి గుగులోతు నాగేశ్వరరావు అన్నయ్య వసంత రావును పరామర్శించారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ.... కొంతమంది నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ఎదురుగా వస్తున్న వారికి నష్టం జరుగుతుందని, ప్రతి ఒక్కరు రోడ్డు మార్గంలో వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సృజన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రసాద్ తో మాట్లాడి గుగులోతు వసంతరావుకు సంబంధించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. ఆసుపత్రిలో పలు ఇబ్బందులతో బాధపడుతున్న మరి కొంతమంది రోగులను ఈటెల పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెత్తి శుభాస్ రెడ్డి ,శనంపూడి సేది రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇన్చార్జి చడా శ్రీనివాసరెడ్డి ,జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, డాక్టర్ శీలం పాపారావు, సేలిందర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, జిల్లా ఉపాధ్యక్షులు బోయినపల్లి చంద్రశేఖర్, ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జ్ అల్లిక అంజయ్య ,యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ ,మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరావు, ఛావా కిరణ్ చంద్రశేఖర్ మరియు భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ స్కూళ్లను వ్యతిరేకించండి

**మహబూబాబాద్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**
ఐసిడిఎస్ను నిర్వీర్యం చేస్తూ అంగన్వాడి కేంద్రాలకు పోటీగా పిఎం శ్రీ స్కూళ ఏర్పాటును వ్యతిరేకించాలని సిఐటియు అనుబంధ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బెస్త సంపూర్ణ, దారా స్నేహబిందులు కోరారు. మంగళవారం ఐసిడిఎస్ జిల్లా అధికారిని ధనమ్మకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో పీఎం శ్రీ స్కూల్స్ కింద మూడు కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రీ ప్రైమరీ స్కూళ్లకు ఫోర్ ప్లస్ వారందరికి ప్రీ ప్రైమరి ఎడ్యుకేషన్ కింద సెంటర్కి రూ.కోటి చొప్పున ఖర్చుపెట్టి స్కూల్స్ నడుపనున్నట్లు ప్రకటించిందన్నారు. ఎన్నికల కోడ్ పూర్తికాగానే ఈ స్కూళ్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం



అంగన్వాడి సెంటర్లు 30నెలల నిండిన పిల్లలను అమ్మబడి నుండి ఆటలు, పాటలు, విద్యలకు అంగన్వాడి కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పీఎం శ్రీ కేంద్రాలు ప్రారంభమైతే అంగన్వాడి కేంద్రాలు మూతపడే పరిస్థితి వస్తుందన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించి అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేయడం ద్వారా అటు పిల్లలకు, ఇటు ఐసిడిఎస్ సిబ్బందికి న్యాయం జరుగుతుంద న్నారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి పిఎం శ్రీ సెంటర్లను ప్రారంభించడం అంటే అంగన్వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేయడమే అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం దీనిని విరమించు కోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల అంగన్వాడిలందరు కలసి ఐక్యంగా పెద్దఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, ఆండాలు, అనిత, రాణి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను వేదిస్తే కఠిన చర్యలు




**బయ్యారం,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**
మహిళలను వేదిస్తే నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీం ఆర్ ఎస్సై సునంద, బయ్యారం ఎస్సై కె.తిరుపతిలు అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు బయ్యారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చిన ఫొన్కాల్స్ మాట్లాడొద్దని, వాట్సప్ గ్రూప్లో వచ్చిన లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల గురైతే 1930టోల్ఫ్రీ నెంబర్కు కాల్చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, మహిళలు ఆపద సమయంలో డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీ సెఫ్ యాప్ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియా వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసుకోవాలన్నారు. మానవ అక్రమ రవాణా, ఉమెన్ సెఫ్టీ అండ్ సెక్యూరిటి, ఫోక్సో చట్టాలు తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో 8712656935కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో, హెడ్మాస్టర్ దేవెందర్, అధ్యాపకులు ధనుంజయ, లావణ్య, అద్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, సౌభాగ్య, రమేష్, భరోసా జయశ్రీ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి సుప్రజ తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## తాను చనిపోతూ మరొకరికి వెలుగునిచ్చారు...
## - నేత్రదానం చేసిన యువకుడు





**కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:**
ఆ కుటుంబం అంతా కన్నీరు మున్నీరుగా విలపించినా కానీ అందరికీ ఆదర్శంగా నిలిచారు. తమ కుటుంబానికి ఊహించని కష్టం మృత్యురూపంలో వచ్చినా కానీ ధైర్యంగా నిలబడ్డారు. తమతో లేని తమ కొడుకు అవయవాలు అయినా మరొకి జీవితంలో వెలుగునిస్తాయి.. మరొకరికి చూపునిస్తాయని భావించి నేత్రదానం చేశారు. జిల్లాలోని చంద్రుగొండ మండలం సత్యనారాయణపురం గ్రామానికి చెందిన 30 ఏళ్ల ఈసం శేఖర్బాబు అనే యువకుడు మృతి చెందాడు. దీంతో అతని కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. ఐ హాస్పిటల్ డాక్టర్ అగర్వాల్ సారధ్యంలో ప్రభుత్వ ఆస్పత్రి టెక్నీషియన్ భూక్యా విష్ణు, లావుడ్యా ప్రవీణ్ నాయక్లు కళ్లను సేకరించారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులతో మర్యాదగా మాట్లాడాలి

**మహబూబాబాద్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**



ఆసుపత్రులకు వచ్చే రోగులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి సేవ చేయాలని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని లక్ష్మినర్సింగ్హోమ్ను తనిఖీ చేసి ఆసుపత్రి డాక్టర్ ఇంద్రసేనారెడ్డి అందించే సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది అర్హత సర్టిఫికెట్లను తనిఖీ అధికారులకు చూపించాలన్నారు. హాజరు పట్టికలో సిబ్బంది హోదాను రాయాలన్నారు. సిబ్బంది మారినట్లైతే వారి వివరాలను జిల్లా కార్యాలయానికి జీరాక్స్ కాపిని పంపించాలన్నారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు మాత్రమే స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత శిశువు ఆడ, మగ అని తెలుపడం చట్టరిత్య నేరం అన్నారు. స్కానింగ్ సెంటర్లలో ఫామ్ ఎఫ్ ఏ ప్రతి రోజు ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన ఫారాలను ప్రతినెల 5వ తేదీ లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ తనిఖీల్లో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్కుమార్, ఆరోగ్య విద్యాబోధకులు కె.వి రాజు, సబ్యూనిట్ అధికారి రామకృష్ణ ఉన్నారు.

## రేషన్ డీలర్ శ్రీను మృతి

**మరిపెడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:**
అనారోగ్యంతో అకాల మృతి చెందిన రేషన్ డీలర్ జర్పుల శ్రీను కుటుంబానికి అండగా ఉంటామని మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు అన్నారు. మండలంలోని జర్పుల తండాకు చెందిన జర్పుల శ్రీను(45) గత కొంతకాలంగాఅనారోగ్యంతోబాధపడుతూమంగళవారంఉదయం మృతిచెందాడు. మృతునికి బార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న తహశీల్దారు దొడ్డారపు సైదులు శ్రీను మృతదేహాని కి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.

# నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి






*ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 18, ప్రభాత వార్త :*

ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్ లో భోజన నాణ్యత తనిఖీ, పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు, వాటర్ ఫిల్టర్ ల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రశంసించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. పీక్ డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడా ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ అన్నారు. సబ్ స్టేషన్ ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీకి తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకం, ఇతర త్రాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి.ఎస్. అన్నారు. రైతు భరోసాపై మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతున్నదని, ప్రజాపాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని సరిచేసే అవకాశం పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసాపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. సాగునీటి సరఫరాపై సీఎస్ మాట్లాడుతూ, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగునీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగునీరు అందే జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై సిఎస్ సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా పథకాలు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ సమీక్షిస్తూ. ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలన చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలలో కొత్త కార్డులను జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు.

జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో, సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాలపై నివేదిక అందించాలని సి.ఎస్. తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల కారణంగా దెబ్బతిన్న పనులను సైతం పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం జిల్లాకు త్రాగునీటి ఇబ్బందులు లేవని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి బుధవారం జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తనిఖీ చేయడం ద్వారా ఆహార నాణ్యత మెరుగైందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్ గా మానిటర్ చేయడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందుతుందని అన్నారు. 50 పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసి కూరగాయలను పెంచుతున్నామని, ప్రతి తరగతి విద్యార్థులకు కొన్ని మొక్కల పెంపకం బాధ్యత అప్పగించడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

### - మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :*



సింగరేణి హైస్కూలు విద్యార్థుల ప్రతిభ అభినందనీయమని మణుగూరు ఏరియా డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలు నందు నిర్వహించిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన సృజనాత్మకమైన అంశాలపై ప్రతిభా పాఠవాల పోటీల్లో సింగరేణి హైస్కూలు విద్యార్థులు అనేక బహుమతులు పొందారని అన్నారు. జిల్లాస్థాయిలో తొలిఅడుగు ఫౌండేషన్ వారు నిర్వహించిన సైన్స్ ఫేర్‌లో ఎస్డీ ఇంతియాజ్ ప్రథమస్థానం, ఎస్.హంసనందిని తృతియస్థానంలతో పాటు నగదు బహుమతి, షీల్డు అందుకున్నారని ఆయన తెలిపారు. బహుమతి పొందిన విద్యార్థులను అభినందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం స్వరూపారాణి, ఉపాధ్యాయులు మమత, రజిత, మస్తానయ్య, కళ్యాణి, వేణు, వెంకన్న, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

**- సింగరేణి హైస్కూలును సందర్శించిన మానిటరింగ్ బృందం**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని సింగరేణి హైస్కూలును మంగళవారం మణుగూరు మండల మానిటరింగ్ బృందం నాగశ్రీ ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, హెచ్ఎం ఈజీఎస్ స్వరూపారాణి, ఉపాధ్యాయులు ఆర్.కళ్యాణి, వేణు, లలిత, రాజసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని కాపాడవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉంది

### - జిల్లా విద్యాశాఖ అధికారి బి.వెంకటేశ్వరచారి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :*

ప్రకృతికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి బి.వెంకటేశ్వరచారి, జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎస్.చలపతిరాజులు అన్నారు. వారు మంగళవారం మణుగూరు మండలం సాంబాయిగూడెంలో నిర్వహించిన నేచర్‌క్యాంప్‌లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా బయట జరుగుతున్న మార్పులను కూడా అవగాహన చేసుకునే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. ప్రత్యేకంగా ఈ క్యాంపు ద్వారా ప్రకృతిలోని నీరు, నేల, వాయువు, మొక్కలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించి అవగాహన చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్ వాతావరణం మీచేతుల్లో ఉందని అన్నారు. అనంతరం విద్యార్థులకు టీషర్టులు, వాటర్‌బాటిల్స్, క్యాపులు, బాటిల్స్, కాటన్ సంచులు, నోట్‌బుక్స్, పెన్నులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎన్‌జీసీ రిసోర్స్‌పర్సన్ రాజశేఖర్, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎఫ్ఏవో ఎస్.శ్రీనివాస్, హెచ్ఎం.శ్రీలత, గైడ్ టీచర్ వి.కోటేశ్వరరావు, రామిరెడ్డి, రామారావు, రాము, టి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్లైన్ బెట్టింగ్

### భారీగా నష్టం,,

### యువకుడు ఆత్మహత్య,,

*క్రైమ్ ఖమ్మం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:*

ఆన్లైన్ బెట్టింగ్ వ్యసనం ఓ యువకుడు నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది, ఇంట్లో కుటుంబ సభ్యులు ఎంత వారించినా వినలేదు, తొలుత ఐదు లక్షల రూపాయల తో వ్యాపారం మొదలు పెట్టి నష్టపోయాడు, పరపతి ఉన్న దగ్గరల్ల అప్పు చేసి అట్టి అప్పును తండ్రి తీర్చడం జరిగింది, గత ఆరు నెలలుగా తన కుమారుడికి ఈ ప్రవర్తన మానుకోమని చెప్పిన వినకపోయేసరికి తల్లిదండ్రులు కుమారుడికి దూరంగా ఉంటున్నారు, తిరిగి మరల ఆన్లైన్ బెట్టింగ్ వ్యాపారానికి స్వస్తి పలుకుతాడు అనుకున్నా తరుణంలో అదే వృత్తిని ఎంచుకున్నాడు, తాజాగా 20 లక్షలు ఆన్లైన్ బెట్టింగ్ పెట్టి భారీగా నష్టపోయాడు యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి, ఖానాపూర్ అవేలి పోలీసుల కథనం ప్రకారం వైయస్సార్ నగర్ కాలనీలోని తన ఇంటి నందు మంగళవారం మహమ్మద్ మోహినుద్దీన్ (29) ఉరేసుకొని నిండు జీవితాన్ని బలి తీసుకున్నాడు, తల్లిదండ్రులు కుమారుడికి దూరంగా హవేలీ పోలీస్ స్టేషన్ ఎదురుగా రోటరీ నగర్ లో నివాసం ఉంటున్నారు , అప్పుల పాలై మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న తన కుమారుడి వ్యవహార శైలిపై తండ్రి తాజుద్దీన్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాడు, తండ్రి ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసు దర్యాప్తు చేపట్టారు

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలకు అటానమస్ హోదా

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 18, ప్రభాత వార్త:




శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ కి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) , జేఎన్టీయూ హైదరాబాద్ నుంచి అటానమస్ హోదా లభించిందని కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్న శ్రీ చైతన్యకు ఇది గొప్ప విజయమని అన్నారు. కళాశాల యాజమాన్యం మౌలిక సదుపాయాలు, నిష్ణాతులైన అధ్యాపకులను క్యాంపస్ ప్లేస్మెంట్ల పై దృష్టి సారించడం ద్వారా శ్రీ చైతన్యకు అటానమస్ హోదా లభించిందని తెలిపారు. విద్యార్థులకు అత్యున్నత స్థాయి విద్యను అందించడంలో ఇది ఎంతో తోడ్పాటు అందిస్తుందని తెలిపారు. అటానమస్ ద్వారా టెక్నికల్ ఎడ్యుకేషన్ లో వస్తున్న మార్పులకు అనుగుణంగా సిలబస్ లో మార్పులు చేసుకోవచ్చని దానికి అనుగుణంగా బోధనా పద్ధతుల ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్యా సాంకేతికతను అందించవచ్చు అని తెలిపారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ నేటి పోటీ మార్కెట్లో, నైపుణ్యం కలిగిన సాంకేతిక , నిర్వహణ నిపుణులకు భారీ డిమాండ్ ఉంది అని జాబ్ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఆచరణాత్మక శిక్షణ పాఠ్యప్రణాళిక విద్యార్థులకు తక్షణమే ఉపాధి కల్పించడానికి సంబంధించిన కోర్సులను ఈ అటానమస్ ద్వారా అందించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, . ఎగ్జిక్యూటివ్ డీన్ డాక్టర్ వి సుదర్శన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జ్ సిహెచ్ కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ హరిప్రసాద్, డాక్టర్ చిరంజీవి, శ్రీ కుమార్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అక్యూ పంకచర్ ఆసుపత్రి సీజ్ కు డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశాలు

### అనుమతులు లేకుండా ఆస్పత్రి నిర్వహణ

### ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన

### డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ కళావతి బాయి

ఖమ్మం ఫిబ్రవరి 18, ప్రభాత వార్త :



కమాన్ బజార్ లోని పెయిన్ రిలీఫ్ అక్యూ పంకచర్ ఆసుపత్రి ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా ఎలా ప్రాక్టీస్ చేస్తున్నారని, ఆ సమయంలో డాక్టర్ గా చెప్పబడుచున్న పి. విజయభాస్కర్ లేదు. అతనికి సంబంధించి అర్హతలు లేవని గుర్తించి వెంటనే సీజ్ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తగిన అర్హతలు లేకుండా వైద్యం చేయటం నేరమని, అర్హత ఉంటే ఆలోపతిక్ చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్రాక్టీస్ చేయాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ లేకుండా ప్రాక్టీస్ చేస్తే చట్ట పరంగా చర్యలు టాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు, పి ఓ డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## శోభాయమానంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం శోభాయమానంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.




## ఎస్ఆర్డీజీ స్కూల్ ఎదుట మృతదేహంతో దర్నా

చుంచుపల్లి, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ఎస్ ఆర్ డి జి స్కూల్ బస్‌లో క్లీనర్‌గా పనిచేస్తున్న దేశబోయిన శ్రీనివాస్ (45) విధులు నిర్వహిస్తూ ఐదు రోజుల క్రితం స్కూల్ పిల్లల్ని జూలూరుపాడులో దించే క్రమంలో వేరొక వాహనం ఢీకొట్టడంతో గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స అందిస్తున్న తరుణంలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందడంతో మంగళవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. దీంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్కూల్ దగ్గరికి తీసుకెళ్తున్న తరుణంలో బంధువులు స్కూలు ముందు ధర్నా ప్రయత్నిస్తుంటే పోలీసులు అడ్డుకున్నారు. చేసేదేమీ లేక నడి రోడ్డుపై తమకు న్యాయం చేయండి అంటూ మృతదేహంతో వారు బోరున విలపించారు. యాజమాన్యం స్పందించాలని, న్యాయం చేయాలంటూ వేడుకున్నారు. మంగళవారం రాత్రి సమయంలో విద్యార్థి సంఘాలు మద్దతుగా ధర్నాలో పాల్గొన్నారు.

# శోకసంద్రంలో చుంచుపల్లితండా

- మిన్నంటిన తల్లిదండ్రుల రోధనలు
- బాలుడిని బలిగొన్న వాట్సాప్ చాటింగ్

చుంచుపల్లి, ఫిబ్రవరి 18 - ప్రభాతవార్త:

ఎప్పుడు ఆడుతూ పాడుతూ అందరితో కలిసిమెలిసి చలాకీగా ఉండే పదిహేనేళ్ల బాలుడు ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు... తన స్నేహితురాలితో చేసే వాట్సాప్ చాటింగ్ తన ప్రాణం తీస్తుందని అనుకోలేదో ఏమో... ఆమె తల్లిదండ్రులు తనను ఏమైనా చేస్తారేమో అనే భయంతో పురుగుల మందు తాగి... ఇంట్లో తల్లిదండ్రుల పక్కన వచ్చి నిద్రపోయాడు... అర్ధరాత్రి సమయంలో కడుపులో మంట అంటూ కేకలు వేస్తూ వాంతులు చేసుకోవడంతో నిద్రనుంచి మేల్కొన్న తల్లిదండ్రులు ఏమైందిరా బిడ్డా అని అడిగారు.. తాను భయపడి పురుగుమందు తాగానని... తనను కాపాడాలని తల్లిదండ్రులను వేడుకోవడంతో హుటాహుటిన రాత్రి సమయంలో వారు కొత్తగూడెం ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు., అప్పటికే అతని శరీరంలో ఉన్న అవయవాలకు పాయిజన్ అయి చికిత్స పొందుతూ చనిపోయాడు... చేతికందిన కొడుకు... తమను వృద్దాప్యంలో ఆదుకుంటాడని అనుకున్న కొడుకు ఇక లేడని తెలియడంతో ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా రోధించారు. బిడ్డా... ఎంత పనిచేశావురా... అంటూ రోధించసాగారు... ఈ వార్త చుంచుపల్లి తండా మొత్తం తెలియడంతో అందరూ కన్నీరు మున్నీరుగా విలపించారు...

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి... తొమ్మిదో తరగతి చదువుతున్న బాలుడు తన క్లాస్‌మేట్ అయిన బాలికతో వాట్సాప్‌లో చాటింగ్ చేశాడు. ఇది గమనించిన ఆమె కుటుంబ సభ్యులు బాలుడికి ఫోన్ చేసి బెదిరించారు. దీంతో భయపడిన సదరు బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని చుంచుపల్లితండాలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్‌వో రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చుంచుపల్లితండా ప్రాంతానికి చెందిన బదావత్ రమేష్ కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అతడి కుమారుడు మనోజ్ (15) తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. మనోజ్‌కు తన క్లాస్‌మేట్ అయిన బాలికతో స్నేహం ఉండటంతో తరచూ ఫోన్‌లో వాట్సాప్ చాటింగ్ చేసేవాడు. ఈ క్రమంలో గత శనివారం చాటింగ్ చేయగా, గమనించిన ఆమె కుటుంబ సభ్యులు వెంటనే మనోజ్‌కు ఫోన్ చేసి బెదిరించారు. తమ అమ్మాయితో ఎందుకు చాటింగ్ చేస్తున్నావని ప్రశ్నించారు. దీంతో మనస్తాపం చెందిన మనోజ్ ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కొత్తగూడెం సర్వజన ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. బాలుడి తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

**- అమ్మా ఆకలి... అమ్మా ఆకలి...**

ఆస్పత్రిలో ఉన్న తన కొడుకు చివరి క్షణాల్లో అమ్మా ఆకలేస్తుందమ్మ... కొంచెం అన్నం తినిపించమ్మ... నీ చేతులతో చివరిసారి అన్నం తింటానమ్మ అంటూ ఆ కొడుకు చెప్పిన మాటలను గుర్తు చేసుకొని ఆ తల్లి మృతదేహంపై పడి రోధిస్తున్న తీరు అందరినీ కలచివేసింది. మనోజ్ లేరా బిడ్డా.. అంటూ రోధించింది తల్లి... 'బంజారా భాషలో ఆ తల్లి రోధిస్తున్న తీరును చూసి విన్న వారంతా గుక్కపట్టి ఏడ్చారు... ఏ బాపురే... మారో షోరాన మన్న లాన్ దోరే బాపు... ఏ బా రే... మన్నె చోడన్ కూంకన్ దగర్ గోరే బాపూ తూ... ఏ బేటావ్... ఈ యాడి తోన హరదే కోని ఆయిక రే... అంటూ విలపిస్తున్న తీరుతో అందరూ కన్నీరు మున్నీరుగా విలపించారు. నన్నెందుకు విడిచిపోయావు బిడ్డ.. ఒక్కసారి కూడా ఈ తల్లి నీకు గుర్తు రాలేదా.. అయ్యా.. నా బిడ్డను తిరిగి తీసుకురండి అంటూ అందరి కాళ్లలో పడుతూ రోధిస్తుంటే చుట్టు ఉన్న జనం దుఃఖ సాగరంలో మునిగిపోయారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఈ విషయం తెలియడంతో వందలాదిగా తరలివచ్చారు. అంతిమయాత్రను ఘనంగా నిర్వహించారు. చివరిసారిగా మనోజ్‌కు గ్రామస్తులు, బంధుమిత్రులు వీడ్కోలు పలికారు.



# స్నేహితుడికి అండగా

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18:**

అశ్వాపురం మండల పరిధిలోని మల్లెలమడుగు హైస్కూల్ లో తమతోపాటు చిన్నతనం నుంచి కలిసి మెలిసి చదువుకున్న స్కూల్ మేట్ కు గుండె సమస్యతో ఆనారోగ్యం పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని తెలుసుకొని తనతో పాటు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు మల్లెలమడుగు స్కూల్ లో 2006వ సంవత్సరం బ్యాచ్ మేమున్నామంటూ స్నేహితుడికి 22 వేల రూపాయలు సేకరించి వైద్య సహాయ నిమిత్తం మంగళవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 2006 బ్యాచ్ మేట్స్ గణపారపు శారద, బలగాని పవిత్ర, గంధసిరి శ్రీను, ఆర్.ఎం.పి డాక్టర్ సంపత్,బర్ల కిరణ్, కమటం శంకర్, కాశబోయిన నాగరాజు, కుడెం నరేష్, కానిస్టేబుల్ రామకృష్ణ, సతీష్ రెడ్డి,సమరసింహారెడ్డిగొడుగు సంతోష్, పద్దం అనూష, మహేష్,చిలకమర్తి శ్రీను,ముస్కు ప్రభాకర్ రెడ్డి,నరేష్ రెడ్డి,జానకి రామ్ రెడ్డి, కృష్ణ కాంత్ రెడ్డి, పిట్ట నరేష్ తదితరులు ఆర్థిక సాయం అందించి తోటి మిత్రుడికి అండగా నిలిచారు.



# అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**పినపాక ప్రభాత్ వార్త, ఫిబ్రవరి 18:**

అక్రమంగా ఇసుకను రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. మండల పరిధిలోని ఇ బయ్యారం ఎక్స్ రోడ్లో రెవిన్యూ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆయన మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా అయన పలు వాహనాలను అపి తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. మండల పరిధిలోని గోదావరి నది,వాగులలో నుంచి ఇసుక అక్రమ రవాణా చేసిన వాహనాలను సీజ్ చేసి,కేసు నమోదు చేయడం జరుగుతుందని అయన హెచ్చరించారు.చెక్పోస్ట్ వద్ద 24/7 తనిఖీ ఉంటుందని అయన తెలిపారు.మండల వ్యాప్తంగా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలించినట్లయితే స్థానిక పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఆయన కోరారు.చెక్ పోస్ట్ లో రెవెన్యూ సిబ్బంది సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలి

**-మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు సామాజిక కార్యకర్త**

**బాబూరావు వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎక్స్ప్లోసివ్ విభాగం ఎస్ఎంఎస్ ప్లాంటులో భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలని కోరుతూ మంగళవారం మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్‌కు వినతిపత్రం అందజేశారు. సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఆదేశాలమేరకు ఏరియాలోని ఎస్ఎంఎస్ ప్లాంటులో భూనిర్వాసితులకు ఉపాధి కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.



# న్యాయచైతన్య సదస్సు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :**

మణుగూరు మండల కేంద్రంలోని అమ్మానాన్న వృద్ధాశ్రమంలో మంగళవారం న్యాయచైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మణుగూరుకోర్టు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కె.సూరిరెడ్డి పాల్గొని వృద్ధులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆటోలకు సీరియల్ నెంబర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :**

మణుగూరు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆటోలకు సీరియల్ నెంబర్ల స్టిక్కర్లు అందజేశారు. మణుగూరు తొలుతసీఐ సతీష్‌కుమార్ ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించి సబ్‌డివిజన్ పోలీస్‌శాఖ ఫోన్ నెంబరుతో పాటు ఆటో సీరియల్ నెంబరును ఆటోలకు అంటించారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, ఆటోడ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# సభ్యత్వనమోదు పురస్కారం

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 18 :**

పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వనమోదును అత్యధికంగా చేసినందుకు మంగళవారం హైదరాబాద్‌లోని ఆపార్టీ రాష్ట్ర కార్యాలయంలో మణుగూరుకు చెందిన టీడీపీ నాయకులు వట్టం నారాయణదొర, వాసిరెడ్డి చలపతిరావులకు సభ్యత్వనమోదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు నర్సింహులు, అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.








# ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో బియ్యం వితరణ

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎల్.వి.ప్రసాద్, కోశాధికారి కృష్ణమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.వి.ఎస్.ఎస్.నారాయణ ఆధ్వర్యంలో పరివర్తన యశోదా ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షుడు కొమ్మ గిరి వెంకటేశ్వర్లు 25కేజీల బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా బంధు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఎన్నో చీకటి బ్రతుకులను వెలుగులోకి తీసుకువచ్చేందుకు యశోదా ఫౌండేషన్ వారు చేస్తున్న ప్రయత్నానికి మా వంతు సహకారంగా అందజేశామని, మా లాగే ప్రతి ఒక్కరూ సహకరిద్దాంసేవ చేద్దాంఅండగా ఉందాం అని హితవు పలికారు. పెన్షనర్‌లు నాళం సత్యనారాయణ, సిహెచ్ సుబ్బయ్య చౌదరి, ఎస్.రాజబాబు, టి.శివ ప్రసాద్, ఐలయ్య, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, మాదిరెడ్డి రామ్మోహనరావు,చుక్కా రాంబాబు, బి.రాజు, పరిటాల సుబ్బారావు, పంపన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఐక్యమత్యంతో అధిక లాభాలు

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పొందుతున్న యూనిట్ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి క్రమశిక్షణతో పరిశ్రమలు నడుపుకుంటే సంబంధిత యూనిట్లు లాభాల బాటలో నడవడమే కాక మీరు ఉపాధి పొంది పదిమందికి ఉపాధి కల్పించవచ్చని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటిసిలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ టూల్స్ డిజైన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఎంఎస్ఎం ఈ యూనిట్ సభ్యుల శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ సంస్థలో వివిధ శాఖలతో పాటు నిరుద్యోగులైన గిరిజన యువతి యువకుల సౌలభ్యం కొరకు ఎం ఎస్ ఎం ఈ పథకము ద్వారా వివిధ రకాల చిన్న తరహా పరిశ్రమలు సబ్సిడీ ద్వారా నెలకొల్పి వారి జీవనోపాధికి తోడ్పాటు అందించడం జరిగిందని అన్నారు. యూనిట్ సభ్యులు అందరూ కలిసి కష్టపడి పనిచేసి చిన్న తరహా పరిశ్రమను బాధ్యతగా నడిపించి మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవాలని, ముడి సరుకులు అధిక ధరలకు కొనకుండా సీజనల్ ప్రకారము కొనుగోలు చేసి తక్కువ పెట్టుబడి తో అధిక లాభాలు పొందాలని అన్నారు. మూడి సరుకులు కొనుగోలు చేసిన దగ్గర నుండి తయారుచేసిన వస్తువులు అమ్ముకునే వరకు ప్రతిదీ రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని అన్నారు. త్వరలో ఐటిడిఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం ప్రారంభిస్తున్నామని, చిన్న తరహా పరిశ్రమల ద్వారా వివిధ రకాల వస్తువులు తయారు చేసుకొని అమ్మకాలు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామని అలాగే ఈ పరిశ్రమల ద్వారా తయారు చేసే ప్రతి వస్తువు ఇతర రాష్ట్రాలలో మార్కెటింగ్ చేసే విధంగా ప్రణాళికల రూపొందిస్తున్నామని, తయారు చేసే వస్తువు మంచి డిజైన్ గా తయారు చేసి సరసమైన ధరలకు అమ్మకాలు జరిగేలా చూడాలని అన్నారు. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్స్ డిజైన్ సంస్థ వారు అందించే శిక్షణను సభ్యులు శ్రద్ధ పెట్టి విని అర్థం కాకపోతే మరలా అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేసుకోని మీ పరిశ్రమలను లాభాల బాటలో నడుచుకునే విధంగా ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సీఈఓటిడి సంస్థ డైరెక్టర్ ఉదయ్ కుమార్, శిక్షకుడు విజయ్ కుమార్, జేడీఎం హరికృష్ణ ఎం ఎస్ ఎం ఈ యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ పై వామపక్షాల నిరసన లను జయప్రదం చేయండి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్ అనుకూల, పేద ప్రజల వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ ఫిబ్రవరి 19న వామపక్షాలు చేపట్టిన నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవరకొండ శంకర్,సిపిఎం మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ పట్టణ కార్యదర్శి ఎండి.రాసుద్దిన్, సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా నాయకులు నాయిని రాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఇల్లెందు సిపిఐ(ఎమ్ఎల్)న్యూ డెమోక్రసీ కార్యాలయంలో నిర్వహించిన వామపక్షాల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని,భీమా రంగంలో 100 ఫ్ డి ఐ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకం నకు 50 నిధులు కేటాయింపులు పెంచి పట్టణాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వైద్య,విద్యా రంగాలకు జీడీపీ 3 శాతం చొప్పున కేటాయించాలని, ఎస్టీ ,ఎస్సి రంగాలకు మహిళ,శిశుసంక్షేమ కేటాయింపులు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 19 జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పట్టణ నాయకులు డి.మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య,సిపిఎం పట్టణ నాయకులు తాళ్లూరి కృష్ణ, సురేష్,.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సీఎంపిఎఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ ను వెంటనే అప్డేట్ చేయాలని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య లు కోరారు. మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సిపిఎఫ్ రీజనల్ కమీషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎంపిఎఫ్ ను 2024 సంవత్సరం మార్చి వరకు అప్డేట్ చేసి కాంట్రాక్ట్ కార్మికులందరికీ పాసు బుక్కులను ఇవ్వాలని, సీఎంపిఎఫ్ ను ఆన్లైన్ చేయాలని, సీఎం పీఎఫ్ లో కాంట్రాక్ట్ కార్మికులకు లోన్ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. సింగరేణిలో ప్రతినెల కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల నుండి సీఎంపిఎఫ్ కు డబ్బులు కట్ అవుతున్నప్పటికీ ఇప్పటికప్పుడు వాటి వివరాలను కాంట్రాక్ట్ కార్మికులకు తెలియజేయడంలో సీఎంపీఎఫ్ సంస్థ, సింగరేణి అధికారులు వైఫల్యం చెందుతున్నారని ఆరోపించారు. గత 2 సంవత్సరాల నుండి సీఎంపిఎఫ్ వడ్డీ లెక్కలతో సహా ఎందుకు అప్డేట్ చేయడం లేదని ప్రశ్నించారు. తక్షణమే కాంట్రాక్ట్ కార్మికులందరికీ సీఎంపిఎఫ్ డబ్బులను ఖాతా బుక్కులలో అప్డేట్ చేసి వివరాలు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రాజారాం, షేక్ వలి, పండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముద్రగడ వంశీకి టిడిపి రాష్ట్ర నాయకత్వం ఘన సన్మానం

ఇల్లందు టౌన్, ఫిబ్రవరి 18, ప్రభాత వార్త:

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో ఇల్లందు నియోజకవర్గం అత్యధిక సభ్యత్వం నమోదు చేసినందుకు ముద్రగడ వంశీని హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర నాయకత్వం సన్మానించింది. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సి రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్ రావు అభినందించారు. పార్టీ నిర్మాణంలో చురుకైన పాత్ర పోషించాలని, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వంశీపై పూర్తి నమ్మకం ఉందని, పార్టీ కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. ముద్రగడ వంశీ మాట్లాడుతూ ఇంతటి గౌరవం ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యాచరణలో నిరంతరం పట్టుదలతో ముందుకు సాగుతానని వెల్లడించారు. కార్యక్రమంలో టి ఎన్ స్ ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, టిడిపి సీనియర్ నాయకులు కారు నరసన్న, అయ్యోరి నాగరాజు, కడారి నటరాజ్, హైమద్ తదితరులు పాల్గొన్నారు.



## స్విమ్మింగ్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది

### -పిల్లలతో స్విమ్మింగ్ చేస్తూ సరదాగా గడిపిన ఎమ్మెల్యే కోరం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

నిత్యం స్విమ్మింగ్ చేయడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటామని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మున్సిపాలిటీ లేక్ పార్క్ లో ఏర్పాటు చేసిన స్విమ్మింగ్ పూల్ లో మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పిల్లలతో కలిసి సరదాగా సిమ్మింగ్ చేసి అలరించి సిమ్మర్లను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్విమ్మింగ్ వల్ల శరీరంలోని ప్రతి అవయవంకు ఎక్సర్సైజ్ చేసినట్లు అవుతుందని అన్నారు. ఇల్లందు పట్టణంలోని లేక్ యు పార్క్ లోని స్విమ్మింగ్ పూల్ ను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని స్విమ్మింగ్ చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. . ఈ సందర్భంగా పలువురు స్విమ్మర్స్ జయశంకర్, కింగ్ టైలర్స్,సురేష్ నాయక్ లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బొళ్ల సూర్యం, ఉల్లింగ సతీష్ మాజీ కౌన్సిలర్ అంకెపాక నవీన్, వారా రవి, నాయకులు పెద్దినేని హరినాథ్ బాబు, శివ, తదితరులు పాల్గొన్నారు.






ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్

టేకులపల్లి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:

మంగళవారం టేకులపల్లి మండలం ముక్కాలబోడు" పంచాయతి నందు సిసి రోడ్డు నిర్మాణపనులను ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ . పెట్రామ్ చెలక లో పర్యటించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి కోసం బోర్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే గ్రామంలో 300 మీటర్ల సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని వారి దృష్టికి తీసుకెళ్లారు. కాగా స్పందించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో నాయకులు ఈది గణేష్, సర్దార్, రామ, దేవ, పంతుల, ప్రసాద్, పూల్సింగ్, భంగ్య తధితరులు పాల్గొన్నారు



## చర్లలో జ్యూవెలరీ షాపులలో చోరీ

### -రూ.1.95లక్షల సొత్తు అపహరణ

చర్ల, ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని చర్లలో రెండు జ్యూవెలరీ షాపులలో చోరీలు జరిగాయి. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదివారం అర్ధరాత్రి జ్యూవెలరీ షాపులలో దొంగతనాలు చేసేందుకు వచ్చిన దొంగలు ముందుగా చర్ల మెయిన్ రోడ్డులోని శ్రీలక్ష్మీ నర్సింహా జ్యూవెలరీ తాళాలు పగుల గొట్టేందుకు యత్నించారు. అవి పగులక పోవడంతో అక్కడి నుంచి దానికి సమీపంలో ఉన్న భద్రాద్రి రామా జ్యూవెలరీ షాపు వద్దకు చేరిన దొంగలు తాళాలు పగులకొట్టిన అందులో ఉన్న సుమారు 3 కిలోల వెండి వస్తువులు కొన్ని చిన్న బంగారు వస్తువులు, రూ.15వేల నగదు, వెయిట్ మిషిన్‌లను అపహరించుకుపోయారు. అపహరణకు గురైన వస్తువులు, నగదుతో కలిపి సుమారు రూ.1.95లక్షల విలువ ఉంటుందని బాధితుడు పందిళ్ళపల్లి శంకరాచారి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దొంగలు బొలేరో వాహనంలో వచ్చినట్లుగా వాహనం నుంచి నలుగురు దొంగలు దిగి వచ్చినట్లు మరికొందరు వాహనంలోనే ఉండవచ్చునని అనుమానిస్తున్నారు. కాగా చోరీకు గురైన భద్రాద్రి రమా జ్యూవెలరీ షాపు యజమాని పందిళ్ళపల్లి శంకరాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చోరీ జరిగిన షాపును ఎస్సై వీ.కేశవ్ పరిశీలించారు. క్లూస్ టీం వచ్చి వివరాలను సేకరించింది.

## చిన్నారికి వైద్య సహాయం

చర్ల, ప్రభాతవార్త:

చర్ల మండల పరిధిలోని లింగాపురం గ్రామానికి చెందిన బిళ్ళ ఆదిత్య,సంధ్య దంపతుల కుమార్తె నివేదిక కి సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి సోకడంతో ఆ చిన్నారికి వైద్య చికిత్సలు అందించడంలో తల్లిదండ్రులు పలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే సమాచారం తెలుసుకున్న చర్ల సిఐ రాజువర్మ చిన్నారి నివేదిక వైద్య చికిత్స నిమిత్తం పదివేల రూపాయలను ఎస్ఐలు నర్సి రెడ్డి,కేశవ్ లతో కలిసి చిన్నారి తల్లికి అందించారు. ఆపదలో ఆదుకున్న పోలీస్ అధికారులకు మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు.



# ఎటకు చేరుకున్న చత్రపతి శివాజీ ద్విచక్రవాహన యాత్ర

అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:



చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మహారాష్ట్ర నుండి విశాఖపట్నంకు చేపట్టిన ద్విచక్రవాహన యాత్ర మంగళవారం ఉదయం అశ్వారావుపేట చేరుకుంది. చత్రపతి శివాజీ వారసులు, శివాజీ సైన్యం చేపట్టిన ఈ యాత్రకు అశ్వారావుపేటలో హిందు సంఘాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కాగా అశ్వారావుపేట పట్టణ పురవీధుల్లో శివాజీ విగ్రహంతో దాదాపు 100 ద్విచక్రవాహనాలతో నినాదాలు చేసుకుంటూ ప్రదర్శన నిర్వహించారు.



# చివరి దశకు ట్రైబల్ మ్యూజియం పనులు

## -మార్చి నెలలో ప్రారంభించేందుకు సన్నాహాలు

## -ఐటిడిఏ పీవో బి.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



ఐటీడీఏ ప్రాంగణంలో పర్యాటకుల కోసం సిద్ధం చేస్తున్న ట్రైబల్ మ్యూజియం పనులు చివరి దశకు చేరుకున్నాయని మార్చి నెలలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం మ్యూజియం కమిటీ సభ్యులతో కలిసి మ్యూజియంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. మ్యూజియం చుట్టూ డిజైన్ గా తయారుచేసిన చెట్లను ఖాళీగా ఉన్న ప్రదేశాలలో అమర్చాలని, మ్యూజియం ద్వారం నుండి మ్యూజియం వరకు వెదురుతో తయారుచేసిన దడికి లైట్ కలర్కు సంబంధించిన రంగులు అందంగా వేయించాలని, బాక్స్ క్రికెట్ కు సంబంధించిన పనులు ఈనెల 25 వరకు గ్రౌండ్ వర్క్ పూర్తి కావాలని, పది రోజులలో బాక్స్ క్రికెట్ గ్రౌండ్ పూర్తిస్థాయిలో నిర్మాణం జరగాలని అన్నారు. అలాగే మ్యూజియం సందర్శించడానికి వచ్చే సందర్శకుల కొరకు వివిధ రకాల తినుబండారాలకు సంబంధించిన స్టాల్స్ కొరకు ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని వర్షాకాలంలో కూడా ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో గ్రావెలింగ్ చేయాలని డి ఈ కి ఆదేశించారు. ఇంకా ఏమైనా మిగిలిపోయిన పనులు ఉంటే త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని మ్యూజియం నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏటీడీఓ అశోక్ కుమార్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, డి ఈ హరీష్, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.






# తదేపా సభ్యత్వ నమోదులో పేటకు 5వ స్థానం

అశ్వారావుపేట రూరల్/దమ్మపేట ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:



ఇటీవల తెలుగు దేశం పార్టీ తెలంగాణలో చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదులో అశ్వారావుపేట నియోజకవర్గంకు 5వ స్థానం దక్కింది. గత రెండు నెలలుగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని అశ్వారావుపేట, దమ్మపేట, చంద్రుగొండ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో నిర్వహించి సంబంధిత సభ్యత్వాల వివరాలను రాష్ట్ర కమిటీకి నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర అందించడం జరిగింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కన్ని నర్సింహులు చేతుల మీదుగా అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొరకు ప్రశంశా పూర్వక జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా స్వామిదొర మాట్లాడుతూ సభ్యత్వ నమోదుకు సహకరించిన ఐదు మండలాల పార్టీ అధ్యక్షులకు, ఇతర శ్రేణులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

## -బీజేపీ ర్త్రాష ఆర్గనైజేషన్ సెక్రటరి చంద్రశేఖర్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులంతా బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తమరెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన భద్రాచలంలో పర్యటించగా ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిలర్ కుంజా ధర్మ నివాసం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్, రాష్ట్ర నాయకులు గోలి మధుసూదనారెడ్డి, అశోక్ రెడ్డి, నరోత్తమ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, సీతారాం నాయక్, బెజ్జం శ్రీనివాస్ రెడ్డి, పినపాక ఎమ్మెల్సీ కన్వీనర్ ముసుకు శ్రీనివాస్ రెడ్డి, బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్సీ కన్వీనర్ మునిశెట్టి రామ్మోహన్రావు, మహిళా మోర్చా నాయకురాలు ముక్కెర కోటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ సందర్భంగా రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం

నెక్కొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



నెక్కొండ మండలంలో అంబేద్కర్ సెంటర్లో నెక్కొండ మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన పాలాభిషేకం మాదిగ రిజర్వేషన్ ఏబిసిడి వర్గీకరణలో అమలు చేయుటకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వర్గీకరణలో ఆమోదించిన సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాటం ందర్భంగా వచ్చిన ఈ రిజర్వేషన్లు ప్రభుత్వ అసెంబ్లీలో ప్రవేశపెట్టి అసెంబ్లీలో తీర్మాణించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నెక్కొండ మాదిగ పోరాట సమితి నుంచి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డూరి కుమార్, ఇటికాల సంజీవయ్య, కందిక వీరస్వామి, నల్లగొండ సమ్మయ్య, వనప్రేమికుడు కంకణాల మహేష్, మాదారపు పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈర్యతండ అంగన్‌వాడిలో అన్నప్రాసన

చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

చెన్నారావుపేట శివారు ఈర్యతండ అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో ధరంసోతు లింగయ్య దంపతుల ద్వితీయ కుమారుడు లక్కికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పీఎస్ టీచర్ ఆరాధన, గుగులోతు లలిత, గుగులోతు అనిత, ధర్మసోతు శిరీష, ధర్మసోతు రోజా, ధర్మసోతు నేజి, గుగులోతు కళ్యాణి, బానోతు శ్రీవాణి, ధర్మసోతు మాలశ్రీ, పిల్లలు పాల్గొన్నారు.



# సైనిక్ పాఠశాల విద్యార్థి అదృశ్యం

ఖానాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండలంలోని అశోక్‌నగర్ సైనిక్ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న సాయివర్ధన్(17) అనే విద్యార్థి తన తోటి విద్యార్థులతో ఈ నెల 16వ తేదిన గొడవ పెట్టుకొని 17వ తేదిన ఉదయం 6గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడని విద్యార్థి తండ్రి వజ్జ నారాయణ పోలీసులకు ఫిర్యాదు అందించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. బాదిత తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విద్యార్థి స్కూల్ నుండి వెళ్లినప్పుడు వైట్ టీషర్ట్ లోచర్ ధరించి ఉన్నాడని సమాచారం తెలిసిన వారు 8712685234, 8712585025లకు సమాచారం అందించాలని తెలిపారు.



# రైతులకు సోలార్ ప్యానల్ ఏర్పాటుకు కార్యాచరణ

**అధునాతన సాగు పద్ధతులు అమలు చేయాలి**

**ఆయిల్ ఫామ్ సాగు తో అధిక లాభాలు**

**ఉపాధి హామీ కింద రైతులకు నీటి గుంటలు ఏర్పాటు**

**కలెక్టర్ ముజమిల్ ఖాన్**

*కారేపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

అటవీ ప్రాంతమైనందున రైతులకు విద్యుత్ కనెక్షన్లు పొలాలకు అధికంగా లేవని, సబ్సిడీతో పొలాల వద్ద మోటార్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా జరిగేలా కార్యాచరణ చేపడుతామని . ఆసక్తి, అర్హత కలిగిన ప్రతి రైతుకు సోలార్ ప్యానల్స్ దశల వారీగా ఏర్పాటు చేస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ అన్నారు. సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో మంగళవారం పర్యటించారు. చీమలపాడు పాడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు పామ్ ఆయిల్ తోటను శ్రీనివాసరావుకు సంబంధించి డ్రాగన్ ఫ్రూట్







పంటను పరిశీలించారు. చెట్టు నీడ కింద కలెక్టర్ కూర్చొని డ్రాగన్ ఫ్రూట్.పంట, ఆయిల్ ఫాం సాగు విద్యుత్తు రుణమాఫీ ఇతర సమస్యలపై రైతులు అధికారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక పద్ధతుల ద్వారా పంట పొలాలను సాగు చేస్తే అధిక లాభాలు రావడంతో పాటు పంట వ్యయం కూడా తగ్గుతుందని సూచించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,.సాగునీటి వసతి ఎంత వరకు ఉంది, పంటల దిగుబడి, రైతులకు గిట్టుబాటు అవుతుందా వంటి పలు అంశాలను రైతులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని, అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకు కోతుల సమస్య ఉందని, సోలార్ ఫెన్సింగ్ వేయడం ద్వారా సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ రైతులకు సూచించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఒకసారి వేస్తే 20 సంవత్సరాల వరకు దిగుబడి వస్తుందని తెలుపుతూ డ్రాగన్ ఫ్రూట్ పంట ఎక్కడ అమ్ముతున్నారో తెలుసుకున్న కలెక్టర్, రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసేలా కార్యాచరణ చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మోర్, డి మార్ట్ వంటి షాపులతో మాట్లాడి పెద్దగా పంట పండే గ్రామాలకు నేరుగా వచ్చి కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. డ్రాగన్ పంటల వద్ద సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రైతు పొలాల సాయిల్ టెస్టింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. వేసవి కాలంలో మట్టి పరీక్షలు చేయాలని, రాబోయే నెల నుంచి సామర్థం ప్రకారం మట్టి నమూనా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అటవీ రక్షణ చట్టాల కారణంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు. రైతులకు అవసరమైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకముందే ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో రోడ్డు సమస్య ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అటవీ నిబంధనలకు లోబడి గ్రామాలలో అవసరమైన మట్టి రోడ్ల ఏర్పాటుకు ఉపాధి హామీ క్రింద చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.అనర్హులకు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందితే వివరాలు అందిస్తే విచారించి చర్యలు చేపడతామని, అన్నారు. అదే విధంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందని,. ఇటీవల గ్రామ సభల్లో ప్రకటించిన తొలి జాబితా మాత్రమేనని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు. ఉపాధి హామీ క్రింద రైతులకు నీటిగుంటలు ఏర్పాటుకు అవకాశం ఉందని, అవసరం, ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారి పొలాలలో ఉపాధి హామీ నిధులు వినియోగించి నీటి గుంటలు ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామ సభలలో తీర్మానం చేస్తే పనులుప్రారంభమవుతాయని అన్నారు. చెరువు నీళ్లు వినియోగించేలా చెక్ డ్యాం నిర్మాణ అవకాశాలు పరిశీలిస్తామని అన్నారు. సన్న రకం వడ్లకు సంబంధించి బోనస్ నివేదికలు ప్రభుత్వానికి అందాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సింగరేణి మండల తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఉద్యానవన శాఖ అధికారి వేణు, పంచాయతీ సెక్రటరీ కె. రామకృష్ణ, ఆర్ ఐ, ఏ.పి ఓ., సంబంధిత అధికారులు, చీమలపాడు మాజీ సర్పంచ్ మాలోత్ కిషోర్ ఆదినారాయణ రైతులు, తదితరులు ఉన్నారు.


# మీ అబ్బాయిని వేరే పాఠశాలకు మార్చుకోండి

## ప్రయివేటు స్కూల్ నిర్వాహకం

*కారేపల్లి : ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*

నర్సరి నుండి 9వ తరగతి వరకు చదువు చెప్పిన పాఠశాలకు 10 తరగతిలో ఆ విద్యార్థులు పనికిరారట. మీ పిల్లల రెస్పాన్స్ సరిగా లేదు. స్కూల్ పెద్దల పట్ల సరైన వినయం చూపటం లేదు కాబట్టి మీ పిల్లలను వేరే పాఠశాలకు మార్చుకోండి అంటూ పిల్లల తల్లిదండ్రులనుద్దేశించి ప్రయివేటు పాఠశాల ప్రతినిధి పిల్లల డైరీలలో రాసి పిల్లలను, వారి తల్లిదండ్రులను మానసిక ఆవేదనకు గురిచేస్తున్న ఘటన వెలికివచ్చింది. క్రమశిక్షణ, నాణ్యమైన విద్యకు చిరునామా అంటూ ప్రచారం





చేసుకుంటున్న కారేపల్లి లోని నిర్మల్ స్కూల్లో నలమాద వెంకట్‌రాహుల్ నర్సరీ నుండి చదువుతున్నాడు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతుండగా రాహుల్ డైరీలో మంగళవారం పాఠశాల ప్రతినిధి మీ బాబుకు పాఠశాల పట్ల గౌరవం లేదని వచ్చే ఏడాది పదోతరగతికి వేరే పాఠశాల చూచుకోవాలంటూ రాసింది. దీనిపై ఆ విద్యార్థి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పిల్లవాడు ఆ తరగతిలో మంచి మార్కులు వస్తున్నాయని, అయినా పాఠశాల సీనియర్ సిస్టర్ రాహుల్‌ను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. నర్సరీ నుండి విద్యాబుద్ధులు చెప్పిన ఆదే పాఠశాలకు పదోతరగతిలో తమ పిల్లవాడులో లోపాలు ఉన్నాయంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. తమ పిల్లవాడిని, తమను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న స్కూల్ యాజమాన్యంపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేయనున్నట్లు విద్యార్థి తండ్రి రమేష్ తెలిపారు.

## మహాసభల గోడ పత్రికల ఆవిష్కరణ

*తల్లాడ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

ఈ నెల 21వ తేదీన ఖమ్మం రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడలో హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ తల్లాడ బ్రాంచ్ కమిటి ఆధ్వర్యంలో మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీలకు సంక్షేమ బోర్డు కార్మిక చట్టాలు అమలుచేస్తామని చెప్పి సంవత్సరం దాటినా



ఇలాంటి చట్టాలు చేయలేదన్నారు. సంఘాలు ఎక్కడైతే నిజాయితీగా ఉంటే అక్కడ మాత్రమే హమాలీలకు వేతనాలు పెరుగుతున్న పరిస్థితి ఉంది అన్నారు. భవిష్యత్తు ఉద్యమాల నిర్వహణ కోసం ఈ మహాసభలకు అధిక సంఖ్యలో కార్మికవర్గం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె. లాల్‌మియా, పఠాన్ నాగుల్‌మీరా, సిహెచ్. రామకృష్ణ, సీహెచ్. రాఘవరావు, నాగేశ్వరరావు, రంగారావు, వెంకటేశ్వర్లు, టి.శ్రీను, కృష్ణయ్య, రాఘవ, బడేమియా, నరేష్, వెంకన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు


## వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి వితరణ

*కారేపల్లి ఫిబ్రవరి18 ప్రభాతవార్త:*



కారేపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మార్చి రెండవ తేదీన శ్రీ గోవింద మాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాల నిర్వహణ కొరకు మండల కేంద్రమైన కారేపల్లికి చెందిన మాజీ సర్పంచ్ మండెపూడి శ్రీనివాసరావు రాణి దంపతులు పదివేల 16 రూపాయలు దేవాలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. మంగళ వారం కారేపల్లికి చెందిన మండేపూడి శ్రీనివాసరావురాణి దంపతులు స్వామి ప్రతిష్టల సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు అనంతోజు లక్ష్మణాచారి పోలోజు రామాచారి పోలోజు ఉపేంద్ర చారిలకు పదివేల 16 రూపాయల నగదును అందజేశారు.దేవాలయ అభివృద్ధికి సహకరించిన దాతలు మండేపూడి శ్రీనివాసరావు దంపతులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు రూ.50వేలు సామాగ్రి వితరణ



*వైరా,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*

కొత్తగూడెంకు చెందిన సింగరేణి కాలరీస్ పద్మావతి ఫైప్ ఇంక్లెన్ యూనియన్ ఖని ఏజెంట్ రవీందర్, మేనేజర్ శ్యాంప్రసాద్, వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్‌ల ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మండలంలోని పాలడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహకంగా మంగళవారం సుమారు రూ.50వేలు విలువైన వస్తు సామాగ్రిని వితరణ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ వెల్ఫేర్ ఆఫీసర్ షకీల్ మాట్లాడుతూ మా సింగరేణి కాలరీస్ యూనియన్‌లో సుమారు వెయ్యి మంది సభ్యులు ఉనాననరని, ప్రతిఒక్కరూ చెమటోడ్చి భూగర్భ ఖనిలో పనిచేసూనత మాకొచ్చే జీతం నుండి కొంత డబ్బు సేకరించి ప్రతి ఐదు నెలలకు ఒకసారి అనేక ప్రభుత్వ పాఠశాలలకు, చిన్న పిల్లలకు , బీద స్థితిలో ఉన్నవారికి మా యూనియన్ ద్వారా సహాయం చేస్తున్నామని అందులో భాగంగా మీ పాఠశాలను ఎంపిక చేసుకోవడం జరిగిందని, ప్రతిఒక్కరూ శ్రద్ధగా చదువుకొని కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.ఇమ్మానియేల్, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ హుమాయిన్, ఐఎన్‌టియుసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సాంబమూరినత, టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ రాజయ్య, హెచ్ఎంఎస్ బ్రాంచ్ సెక్రటరీ హసీఫ్, కమిటీ సభ్యులు భూక్యా రమేష్, కుర్రా రమేష్, దేవ్‌సింగ్, కుమార కృష్ణ,చిట్టిబాబు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి కళాశాలకు అటానమస్ గుర్తింపు

సత్తుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్/జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ద్వారా ప్రతిష్టాత్మకమైన అటానమస్ (స్వయంప్రతిపత్తి) గుర్తింపు 202526సంవత్సరం నుండి లభించినట్లు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ శ్రీ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు గీబిది/ రివిగిగీబీ అందించే ప్రతిష్టాత్మకమైన అటానమస్(స్వయం ప్రతిపత్తి) గుర్తింపు లభించినట్లు తెలియజేశారు. తమ కళాశాల ఈ ఘనత సాధించిన సందర్భంగా అధ్యాపక బృందానికి, సిబ్బందికి, విద్యార్థినీ, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామర్థ్యత, ఆధునిక మౌలిక వసతులు, అనుభవం కలిగిన అధ్యాపకుల కృషి ద్వారా ఈ ఘనత సాధించుకోగలిగామని ప్రభాకర్ రెడ్డి అన్నారు. అటానమస్(స్వయంప్రతిపత్తి) ద్వారా సాంకేతిక



మార్పులకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కోర్సులను మార్చుకునే అవకాశం ఉందన్నారు. ఈ గుర్తింపుతో తమకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. మేకింగ్ ఇండియా నినాదంతో తమ కళాశాల ద్వారా సరికొత్త ఉత్పాదనలు తయారు చేసే స్థాయికి విద్యార్థినీ,విద్యార్థులను తయారు చేసేందుకు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల తోడ్పాటును అందిస్తుందని ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త,విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ శ్రీమతి బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ ఉపాధ్యాయులకు, విద్యార్థినీ,



విద్యార్థులకు మరియు తల్లీదండ్రులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:వూటుకూరి. శేషారత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవడంతోపాటు పరిశ్రమలతో సంబంధాలను మరింతగా పెంపొందించు కోవడానికి అటానమస్ వల్ల సాధ్యపడుతుందన్నారు. ప్రతిష్టాత్మకమైన అటానమస్ (స్వయంప్రతిపత్తి) గుర్తింపు ద్వారా సొంతంగా తమ పరీక్షలు నిర్వహణ చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ శేషారత్న కుమారి అన్నారు. ఉపయోగపడుతుందన్నారు. కళాశాల ట్రైనింగ్ ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్:డియన్ వి కృష్ణారెడ్డి అన్నిఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో జిఎం కార్యాలయాన్ని ప్రారంభించండి..

## డైరెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన ఐ.ఎన్.టి.యు.సి

సత్తుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జె.వి.ఆర్ సి.హెచ్.పి , జె.వి.ఆర్ డిస్పెన్సరీలలో పని చేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మరియు పి.వి.ఎన్ ( సింగరేణి ) కాలనీ మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు ఐ.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో కొప్పుల వెంకటేశ్వర్లు డైరెక్టర్ ( ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ) కి ఐ.ఎన్.టి.యు.సి యూనియన్ నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా సత్తుపల్లి నుండి సుమారు పన్నెండు మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం మరియు పలు సమస్యల పరిష్కారానికై వెంటనే జి.ఎం కార్యాలయం ప్రారంభించా లని వారు డైరెక్టర్ ను కోరారు. జే.వి.ఆర్ ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి , కిష్టారం ఓసి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇచ్చే



విధంగా తగు చర్యలు తీసుకోవాలి. సత్తుపల్లి సింగరేణిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 3500 మంది ఉద్యోగుల కుటుంబాలు మరియు భూనిర్వాసితుల కుటుంబాల ఆరోగ్యం విషయమై జే.వి.ఆర్ డిస్పెన్సరీని అన్ని వసతులతో ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలని వారు కోరారు. ఉద్యోగులు నివసించే పి.వి.ఎన్ కాలనీ ప్రారంభించి సుమారు మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కమ్యూనిటీ హాల్ , ఓపెన్ జిమ్ , వాకింగ్ ట్రాక్ , సూపర్ బజార్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి. కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీ కి వెళ్లే రోడ్డు మార్గం ప్రక్కన స్మశాన వాటిక కు ప్రహారీ గోడ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవాలి. పి.వి.ఎన్ కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటం వలన భద్రతా నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలి.సత్తుపల్లి లో వై జంక్షన్ వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున వై జంక్షన్ నుండి జే.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ వరకు సెంట్రల్ లైటింగ్ తో కూడిన డబుల్ రోడ్డు వేపించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. పై సమస్యలపై సానుకూలంగా స్పందించి తొందరలో పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు పంపిస్తామని డైరెక్టర్ ( పి అండ్ పి ) గారు హామీ ఇచ్చారు అని ఐఎన్టీయూసీ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐ.ఎన్.టి.యు.సి జి.ఎం చర్చల ప్రతినిధి చెన్నకేశవరావు , బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్ , రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి. ఆర్ ఓ. సి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె. వి.ఆర్ సి.హెచ.పి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐవి రెడ్డి నాయకులు కిషన్ రావు , రఫీ , రామచందర్ , చంద్రశేఖర్ , చంద్రగిరి మోహన్ , ఉపేందర్ , రామకృష్ణ , సతీష్ , మహేష్ గుండేటి రమేష్ , చార్లెస్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సిబ్బంది ప్రయాణికుల పట్ల మర్యాద గా ఉండాలి...

## నైపుణ్యం పెంపొందించేందుకు శిక్షణా తరగతులు

సత్తుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ సంస్థ అభివృద్ధికి సిబ్బంది పాటుపడాలని సత్తుపల్లి డిపో మేనేజర్ యూ రాజ్యలక్ష్మి సిబ్బందిని కోరారు. మంగళవారం సత్తుపల్లి డిపోలో సిబ్బందికి నైపుణ్య శిక్షణ తరగతులు ప్రారంభించి పై విధంగా అన్నారు. సిబ్బందిలో నైపుణ్యం పెంపొందిస్తూ సొంతదారుని భావన కల్పించి సంస్థ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా



శిక్షణ తరగతులు ఉంటాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతాయుతంగా ఐక్యతతో పనిచేస్తే సంస్థ అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. ఆర్టీసీ ఉద్యోగులు డ్రైవర్లు కండక్టర్లు వివిధ విభాగాల సిబ్బందికి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను ఏ విధంగా సాధించాలి అనే విషయాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మరియు వివిధ లఘు చిత్రాల ద్వారా సిబ్బందికి డిఎం రాజ్యలక్ష్మి వివరించారు. ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించడం, నైపుణ్యంతో వృత్తిలో రాణించడం, సమిష్టి గా ఎలాంటి సమస్య అయినా ఎదుర్కొనే విధంగా సిబ్బంది నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కోరారు. సిబ్బందికి సొంతదారుని భావన కలిగే విధంగా ఉదాహరణలతో కూడిన ఆటలను ఆడించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## 23న సేవాలాల్ జయంతి వేడుకలు

కామేపల్లి, ఫిబ్రవరి 18 ప్రభాత వార్త :

సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి వేడుకలను ఈ నెల 23న రామకృష్ణాపురం కమ్మం కుంట వద్ద నిర్వహిస్తున్నట్లు సేవాలాల్ జయంతి ఉత్సవ మండల కమిటీ సభ్యులు తెలిపారు. గిరిజన లంబాడీలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నాలని కోరారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన సండ్ర



సత్తుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవా ర్త

సత్తుపల్లి మండలం గంగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచి విశ్రాంతి ఉపాధ్యాయులు సొసైటీ డైరెక్టర్ రాచమల్ల కృష్ణమూర్తి ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం గంగారంలోని కృష్ణమూర్తి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబీకులతో కృష్ణమూర్తిమృతి గల కారణాలను సండ్ర వెంకట వీరయ్య అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు దొడ్డ శంకర్రావు ఎస్ హరికృష్ణ రెడ్డి మాజీ సర్పంచ్ మందుపాటి శ్రీనివాస్ రెడ్డి మాదిరాజు వాసుదేవరావు వల్లభనేని పవన్ కోటమర్తి సుజాత రావు రావులపల్లి రాంబాబు కోటమర్తి సుజాత రావు పార్థసారథి ఉన్నారు.

## పరిటాల కుటుంబానికివాసవి క్లబ్ చేయూత

సత్తుపల్లి ప్రభాతవా ర్త



నిరుపేద ఆర్యవైశ్యులకు వాసవి క్లబ్ అండగా ఉంటుందని,వాసవి క్లబ్ ఖమ్మం జిల్లా 106 ఏ గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పరిటాల వరలక్ష్మి మంగళవారం అకాల మృతి చెందడంతో, దహన ఖర్చుల నిమిత్తం వాసవి క్లబ్ బుగ్గపాడు కపుల్స్ అధ్యక్షుడు కొనగల సతీష్ ఆధ్వర్యంలో వరలక్ష్మి కుటుంబ సభ్యులకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాసవిక్లబ్ బుగ్గపాడు కపుల్స్ సేవలను ప్రశంసించారు. రీజియన్ సెక్రటరీ దూపకుంట్ల వీర రాఘవులు ఇచ్చిన సమాచారంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ సహకారముతో తక్షణమే ఈ నగదును మంజూరు అయ్యేవిధంగా కృషి చేశామన్నారు. బుగ్గపాడు క్లబ్ పరిధిలోని 14 గ్రామాల్లో నివాసముంటున్న ఆర్యవైశ్యులు ఎవరైనా చనిపోతే టీ, అల్పాహారం, భోజనాలు ఏర్పాటుచేసి దహన సంస్కారాలు అయ్యేవరకు పర్యవేక్షించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ ఆఫీసర్ గంగిశెట్టి గంగాధర జగదీష్,వైస్ గవర్నర్ మా శెట్టి వరప్రసాద్, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ గుంటుపల్లి దివాకర్ గుప్తా, వాసవి క్లబ్ అధ్యక్షులు పసుమర్తి రామ్మోహన్ రావు, పసుమర్తి వెంకటేశ్వరరావు, కర్పూరపు మురళి, మాడ సాయిరాం, వేములలక్ష్మీనారాయణతదితరులు పాల్గొన్నారు.

## జే వి ఆర్ సి హెచ్ పి ని తనిఖీ చేసిన డైరెక్టర్

సత్తుపల్లి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త

జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ లోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (సిహెచ్ పి ) నీ సింగరేణి డైరెక్టర( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ ) కె వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సింగరేణి డైరెక్టర్ గా నూతనంగాపదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా సత్తుపల్లి వచ్చిన ఆయనకు జిఎం ఎం సాలెం రాజు ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు ఎం.వి నరసింహారావు సిహెచ్ పి ఇన్చార్జి సోమశేఖర్ లు స్వాగతం పలికారు. సిహెచ్పి నందు ఉత్పత్తి అవుతున్న బొగ్గు రవాణా పై అధికారులతో సమీక్షించడం జరిగింది అనంతరం కోల్ రిసీవింగ్ కాంప్లెక్స్ వద్ద బొగ్గు అన్లోడింగ్ చేయనప్పుడు వచ్చు సమస్యలను గూర్చే క్లుప్తంగా సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రైమరీ కోల్ క్రసర్ ఏరియా ను తనిఖీ చేయటం జరిగింది. జేవిఆర్ సిహెచ్పి లోని డిశ్చార్జ్ పాయింట్లను తనిఖీ చేసి అక్కడ నుండి వచ్చు దుమ్ము ధూళిఎలా అరికట్టాలో సంబంధిత అధికారులకు సూచనలు సలహాలను డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఇవ్వడం జరిగింది. అనంతరం డైరెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులతో పరిపాలన బిల్డింగ్లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిఎం సివిల్ టీ సూర్యనారాయణ ఎస్ఓ2 జిఎం కోటిరెడ్డి ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ ప్రాజెక్టు అధికారులు జేవిఆర్ సిహెచ్పి ఇన్చార్జి సోమశేఖర్ పాల్గొన్న వారిలో ఉన్నారు.

## కామేపల్లి కేజీబీవీని సందర్శించిన అడిషనల్ కలెక్టర్



**కామేపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త) :**
కామేపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీజ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా బాలికల హాజరు, ఉపాధ్యాయుల పనితీరు, ఎస్ఎస్సి లో ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకుంటున్న చర్యలు, భోజనంలో మెనూ అమలు వంటి అంశాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతను సాధించి ఆదర్శంగా నిలవాలని విద్యార్థినీలను కోరారు. లక్ష్యసాధనకు ఇటు విద్యార్థులు అటు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు పరీక్షలు అంటే భయపడవద్దని అన్నారు. పరీక్షలకు విద్యార్థినిలను సన్నద్ధం చేయాలని అన్నారు. ప్రణాళిక బద్ధంగా పాఠ్యాంశాలను పఠనం చేయాలన్నారు. తొలుత రికార్డులు రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థుల ప్రగతి నివేదికలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ స్వాతి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్చి 31లోగా పని దినాలను పూర్తి చేయండి



**కామేపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త) :**
వంద రోజుల పని దినాలు పూర్తి పూర్తి చేసుకోని ఉపాధి హామీ కుటుంబాలు ఎవరైతే ఉన్నారో వారందరూ కూడా వచ్చే మార్చి 31లోపు పూర్తి చేసుకోవాలని కామేపల్లి మండల ఈజీఎస్ ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు కోరారు. మంగళ వారం కామేపల్లి మండలం సాతానిగూడెం పంచాయతీలో ముమ్మరంగా ఎంజిఎన్ఆర్ఈజీఎస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కూలీలను చైతన్య పరిచారు. పూర్తిచేసుకోని వారికి 202425 కి సంబంధించి మిగిలిన రోజులు ఏవైతే ఉన్నాయో అవి క్లోజ్ అయిపోతాయని తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పనులలో పాల్గొని ఉపాధి పొందాలని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 20 రోజులు పని దినాలు పూర్తి చేసిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ప్రభుత్వా నిబంధనల మేరకు వర్తిస్తుందన్నారు. జాబ్ కార్డు కలిగిన అందరూ ఉపాధి పనులలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి వెంకట నరసయ్య, కూలీలు, మురామేస్త్రీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పింజరమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యను సత్వరమే పరిష్కరించాలి

**కామేపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త) :**



కామేపల్లి మండలం పెంజరమడుగు గ్రామ రైతులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను మంగళవారం కలిసి గ్రామంలోని లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి ఇరిగేషన్ అధికారులను సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తోటకూరి శివయ్య, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ ఇంజం నాగభూషణం, మాజీ సర్పంచ్ దేవిభాష, లకావత్ మాన్సింగ్, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ లకావత్ సక్రియ, రైతులు పగడారపు సత్యనారాయణ, ఇంజం సత్యనారాయణ, వంకాయల పాటి సత్యనారాయణ, హర్యా, గర్ల, కెప్పు, రమేష్, రామారావు ఉన్నారు.

## వరిగడ్డి వాము దగ్ధం..



**కూసుమంచి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త) :**
కూసుమంచి మండలంలోని గైగోళ్లపల్లి గ్రామంలో వరిగడ్డి వాము దగ్ధం అయిన ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం మంగళవారం గ్రామానికి చెందిన బొడ్డు మల్సూర్ తన ఇంటి వద్ద వరిగడ్డి వాము నిలువచేసుకున్నాడు. మధ్యాహ్నం సమయంలో జనసంచారం లేని సమయంలో గడ్డివాముకు నిప్పు అంటుకుని కాలి బూడిదైంది. దీంతో విషయం తెలుసుకున్న మల్సూర్ తన గడ్డి వాముకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంవల్లనే కాలిపోయిందని ఆరోపిస్తున్నాడు. తనకు సుమారు రూ.50వేల నష్టం వాటిల్లిందని వాపోయాడు. గడ్డివాముకు నిప్పు అంటుకుందని సమాచారం తెలుసుకున్న కూసుమంచి అగ్ని మాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ప్రభుత్వం నుంచి ఆదుకోవాలని బాధితుడు విలపించాడు.

## 20న శిరిడి సాయిబాబా మందిర వార్షికోత్సవం

**కామేపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త) :**



కామేపల్లి షిరిడి సాయిబాబా మందిరం ముస్తాబు అయ్యింది .28 వ, వార్షికోత్సవ వేడుకలను ఈనెల 20న నిర్వాహిస్తుండటం తో ఆలయాన్ని ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేడుకల నిర్వాహణ వివరాలను ఆలయ కమిటీ ఛైర్మన్ ఎర్ర నాగార్జున్, మొండ్రు పుల్లయ్య గురుస్వామి మంగళవారం తెలిపారు. వేడుకలలో భాగంగా పూజలు, అభిషేకాలు, మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నదానం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. వేడుకలు నిర్వాహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసినట్లు వారు తెలిపారు.

## హై టెన్షన్ తీగల వద్ద మంటలు పెట్టవద్దు..

**ఖమ్మం రూరల్ (ప్రభాత వార్త) :**
హై టెన్షన్ తీగల వద్ద రైతు సోదరులు మంటలు పెట్టవద్దని ఖమ్మం రూరల్ తహసీల్దార్ పిల్లి రాం ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలో పలు ప్రాంతాల్లో నుంచి హై టెన్షన్ తీగలు వెళ్తున్నాయని ఆ తీగల కింద తీగల దగ్గరలో వరి, పత్తి, మిరప, కంది, చెరుకు తదితర పంటలను కోసిన తర్వాత మిగిలిన చెత్తను, వ్యర్థ పదార్థాలకు నిప్పు పెట్టడం వలన పెను ప్రమాదం సంభవించే అవకాశం ఉన్నదని రాం ప్రసాద్ తెలిపారు. హై టెన్షన్ వైర్ కు దగ్గరలో ఎటువంటి పంటలు, చెట్లు, మొక్కలు నాట రాదని విజ్ఞప్తి చేశారు. తీగల క్రింద వ్యవసాయ బావులు తవ్వడం, పొడవైన లోహపు పైపులు, లారీలు, ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లు తీగల కింద నుంచి తీసుకపోవద్దని విజ్ఞప్తి చేశారు. మంటల వలన ప్రమాదం సంభవిస్తే ప్రభుత్వ రంగ ఆస్తులు నష్టపోవడమే కాకుండా భారీ స్థాయిలో ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనంలో ఉంచుకొని రైతు సోదరులు, వ్యవసాయ కూలీలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. విద్యుత్ ప్రవాహామునకు ఎటువంటి అంతరాయము ఏర్పడిన 08742 296822, 8333988856, 6300136282 నెంబర్లలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన ప్రభుదాస్

**కామేపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త) :**



తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామానికి చెందిన దొడ్డిగర్ల ప్రభుదాస్ (కోటయ్య) మంగళవారం కలిశారు. రాష్ట్ర రాజధానిలో మంత్రి పొంగులేటిని కలిసి విద్యార్థినికి పీహెచ్డీ లో ప్రవేశం కల్పించాలని కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ విద్యార్థినికి మంత్రి పీహెచ్డీలో ప్రవేశం కల్పించడం జరిగింది.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## విద్యార్థినికి వినికిడి లోపం పరికరం అందజేత



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థుల కోసం అందచేస్తున్న వినికిడి పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఎంఇవో బి.చలపతిరావు వెల్లడించారు. మంగళవారం బుద్దారం గ్రామంకు చెందిన బోయిన నందిత అనే వినికిడి లోపంతో ఉన్న అమ్మాయికి సమగ్ర శిక్షణ వారి ద్వారా అందిన వినికిడి పరికరాన్ని ఆయన అందచేసారు. ఈ కార్యక్రమంలో బుద్దారం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు షరీఫ్, భాగ్యలక్ష్మీ, జైపాల్, మంగమ్మ, చారి, సాంబశివరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి యువకుడు స్వయం శక్తితో ఎదగాలి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**



ప్రతి యువకుడు స్వయం శక్తితో ఎదగాలని నేలకొండపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంగవీటి నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి గ్రామం నందు నూతనంగా ఏర్పాటు చేసిన కూల్ డ్రింక్స్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, మండల కాంగ్రేస్ నాయకులు కొమ్మూరి నరేష్, ఉండెమోదుగుల శ్రీనివాసరావు, తన్నీరు నారాయణ, రేగళ్ల నాగేందర్, పుసులూరి కోటయ్య, గంధం ఉపేందర్, చీమ విజయ్, బొడ్డు గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు మానసికంగా, ఆర్థికంగా ఎదగాలి

**–మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్**

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 18 (ప్రభాతవార్త):**




దివ్యాంగులు మానసికంగా, ఆర్థికంగా ఎదగాల్సిన అవసరం ఎంతో ఉందని నేలకొండపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్ వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి నందు మండల సిపిఎం కార్యాలయం నందు ఎస్‌బిఐ సౌజన్యంతో ఆర్‌సిపిఅండ్ఎస్ఆర్‌డిఎస్, టిడిజేఏసి సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగులకు వ్యాపార నైపుణ్యం కోసం ఏర్పాటు చేసిన మూడవ బ్యాచ్ శిక్షణా కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి దోసపాటి చంద్రశేఖర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థయిర్యంతో ముందుకు సాగాలని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య, ప్రముఖ విద్యావేత్త శ్రీనివాసరావు, స్థానిక ప్రజా నాయకుడు నాగేశ్వరరావు, ఎస్ఆర్‌డిఎస్ ఫౌండర్ గద్దం రాంబాబు, ట్రైనర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# బిసి జనాభాను తగ్గించి చూపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

**బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు**

**విలేకర్ల సమావేశంలో బిజేపి ఎంపీ ఈటెల రాజేందర్**



ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

బిసి కులగణన తప్పుల తడకగా రానుందని బిసి జనాభాను తగ్గించి చూపించారని ఇది కాంగ్రెస్ చేసిన కుట్రలో భాగమేనని మల్కాజ్‌గిరి ఎంపీ బిజేపి రాష్ట్ర నాయకులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. బిజేపి ఉపాధ్యాయుల ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మంలో మంగళవవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు బిసి కులగణన నిజాయితిగా చేయాలనే ఉద్దేశ్యం లేదని విమర్శించారు. 2011లో రాష్ట్ర జనాభా 3కోట్ల 60లక్షలు ఉండగా 2025కు కూడా అదే జనాభాను చూపించారని కోటి జనాభాను తగ్గించి చూపిస్తున్నారని నిజాయితిగా మీరు కులగణనను చేసి ఉంటే మళ్లీ రెండవ సారి ఎందుకు చేయిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. బిసి జనాభాను 46శాతం చూపిస్తూ కాంగ్రెస్ మోసం చేస్తుందని ఆయన ద్వజమెత్తారు. బిసి కులగణనను ఆ పార్టీ స్వాగతిస్తుందని కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాలు తమ పరిస్థితులను బట్టి కులగణనను చేసుకోవచ్చని తేల్చి చెప్పిందని తమిళనాడులో బిసి కులగణనను శాస్త్రీయ బద్దంగా చేసి అమలు చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బిసిలను మోసం చేస్తూ డ్రామా కంపెనీల తయారైందని విమర్శించారు. 47 ఏళ్ల పాటు కాంగ్రెస్ పాలనలో బిసిలను సీఎంగా, ప్రధానమంత్రిగా చేయలేకపోయిందని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు కూడా ప్రజా వ్యతిరేకమైన పార్టీలని బీఆర్ఎస్ అమలు చేసిన విధానాలను కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 12 నెలలు కావస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన 5డిఏలు ఇవ్వలేదని, పిఆర్‌సి అమలు చేయలేకపోయిందని చివరకు రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్లు, పదవి విరమణ పొందిన ఉద్యోగులు దాచుకొన్న సొమ్మును కూడా ఇచ్చే స్థితిలో లేదని పేర్కొన్నారు. దేశంలో మొట్ట మొదటి సారి +12లక్షల 75వేల వరకు ఆదాయం ఉన్న వారిలో క్యాష్ కట్టాల్సిన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వల్ల దీని వల్ల ఉద్యోగులకు ఎంతో ఉపయోగం అన్నారు. అందుకే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డి మాజీ ఎమ్మెల్సీ సైది రెడ్డి, బిజేపి జిల్లా అభ్యర్థి గల్లా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మిర్చిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**నాఫెడ్ ,మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి క్వింటాకు రూ. 25000 చెల్లించాలి**

**ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి**

**వామపక్షల రైతు సంఘాల డిమాండ్**

**ఖమ్మం మిర్చి మార్కెట్ వద్ద రైతుల మహా ధర్నా**




ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

మిర్చి రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వమే మిర్చీలు కొనుగోలు చేయాలని సిపిఐ సిపిఎం అనుబంధ రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. ఆయా రైతు సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం మిర్చి మార్కెట్ వద్ద వేరువేరుగా భారీ ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఎం అనుబంధ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ రావు వేరు వేరు కార్యక్రమాల్లో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులను విస్మరించిందని ఆరోపించారు. నాఫెడ్ మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించాలని వాటి ద్వారా క్వింటా మిర్చికి రూ. 25 వేలు ధర చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉదయం 8 గంటలకే ఆయా రైతు సంఘాల ఆధ్వర్యంలో మిర్చి రైతులు సిపిఐ సిపిఎం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మిర్చి మార్కెట్ కు చేరుకొని ధరల పరిస్థితిపై రైతులను అడిగి తెలుసుకుని తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ మిర్చి వ్యాపారులు మార్కెట్ వర్గాలు కలిసి సిండికేట్ అయి ధరలు పెరగకుండా కట్టడి చేస్తున్నారని ఆరోపించారు. క్వింటాకు 13000 , 14000 ధర చెల్లిస్తే రైతుకు కనీసం పంట పెట్టుబడి కూడా రావడం లేదని మిర్చి రైతులు ఘోరంగా నష్టపోతున్నారని ఆయన పేర్కొన్నారు. అప్పుల ఊబిలో కూరుకు పోతున్న రైతులను రక్షించాల్సిన బాధ్యత పాలకులకు లేదా అని ప్రశ్నించారు. ఇదే పరిస్థితి కొనసాగితే తమ సంఘం ఆధ్వర్యంలో తమ పార్టీ కార్యకర్తలు రైతులు కలిసి మార్కెట్లో వ్యాపార



లావాదేవీలను స్తంభింప చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా సిపిఎం అనుబంధ రైతు సంఘం నాయకులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు బొంతు రాంబాబు తదితరులు మాట్లాడుతూ విదేశాలకు వెళ్లి ఆయుధం ఒప్పందాలు ఇతర వ్యాపార ఒప్పందాలు చేసుకొని వచ్చిన ప్రధానమంత్రి మిర్చి ఎగుమతులకు అవకాశం ఉన్న చైనా థాయిలాండ్ వంటి దేశాలతో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఎంత మాత్రం ప్రేమ లేదని వారు ఆరోపించారు. నాఫెడ్ మార్క్ఫెడ్ ద్వారా కేంద్రం తలుచుకుంటే ప్రభుత్వమే మిర్చి కొనుగోలు చేయవచ్చునని గతంలో పది శాతం కంటే తక్కువ ధరలు ఉన్నప్పుడు యూపీఏ సర్కారు స్పందించి నాఫెడ్ మార్క్ఫెడ్ ద్వారా గిట్టుబాటు ధరలు కల్పించిన సందర్భాలను ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ధరల స్థిరీకరణ కోసం మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని ఆయా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, కంటోన్మెంట్ అధ్యక్షులు మొహమ్మద్ మోలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, కొండపర్తి గోవిందరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్రబాబు ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, పోటు కళావతి, జాగర్లమూడి రంజిత్, తదితరులు పాల్గొనగా, సిపిఎం అనుబంధ రైతు సంఘం ధర్నా కార్యక్రమంలో, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు. రైతుల ధర్నా సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రగార్ల హనుమంతరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, రైతులతో రైతు నాయకులతో మాట్లాడి మిర్చి ధరలు పడిపోకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# వైద్య శిబిరాన్ని పరిశీలించిన డిఎంఅండ్ హెచ్ఓ

**అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోళ్ళు డాక్టర్ కళావతి భాయి**

ఖమ్మం ఫిబ్రవరి 18, ప్రభాత వార్త:



జిల్లా ఆసుపత్రిలో జరుగుచున్న విద్యార్థులకు కంటి పరీక్షలు జరుపుతున్న ప్రత్యేక వైద్య శిభిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి కళావతి బాయి సందర్శించి కంటి పరీక్షల తీరును పరిశీలించి వైద్యులతో చర్చించారు. జిల్లాలో ఆర్ బి ఎస్ కె టీమ్ లో అప్తాలమిక్ ఆఫీసర్లు రెండు విడతలుగా అన్ని స్కూల్ లో విద్యార్థులకు స్క్రీనింగ్ చేసి దాదాపు 3500 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారికి కంటి వైద్యులచే స్క్రీనింగ్ జరిపి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణి చేస్తామని ఆమె చెప్పారు. ఆపరేషన్ అవసరం అనుకుంటే హైదరాబాద్ పంపి వారికి తగిన చికిత్సలు అందిస్తామని చెప్పారు. పిల్లలకు



పగడబందీగా వైద్యులు కంటి పరీక్షలు జరిపి వారి కంటి సమస్యలను గుర్తించాలని, తద్వారా వారికి కంటి సమస్యలు లేకుండా చేసే వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివరెడ్డి, కంటి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రియదర్శినితో సూపర్ సెట్ అవగాహన ఒప్పందం

ఖమ్మం విద్యా విభాగం ఫిబ్రవరి 18, ప్రభాత వార్త:

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాల, సూపర్ సెట్, హైదరాబాద్ మధ్య మంగళవారం అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ సందర్భంగా చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు శిక్షణ, మార్గదర్శకత్వం, వారి కెరీర్ పురోభివృద్ధికి ప్లేస్ మెంట్ కల్పించడం, యజమానులతో సంప్రదింపులు జరపడం వంటి వివిధ రంగాలలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ సెట్ తో ఒక అవగాహనా ఒప్పందం చేసుకున్నామని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా సూపర్ సెట్ రిలేషన్ షిప్ మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ రిక్రూట్ మెంట్ ల్యాండ్ స్కేప్ ను మార్చే లక్ష్యంతో ఎడ్యుటెక్ స్టార్టప్ సూపర్ సెట్ క్యాంపస్ ప్లేస్ మెంట్ కు మార్గదర్శక విధానాన్ని రూపొందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్, అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకట రమణ విభాగాధిపతులు ఇంజం నర్సింహారావు కంప్యూటర్ సైన్స్, ఎం.వెంకటేశ్వరరావు సీఎస్ఎం అండ్ ఏ ఐ డి, డి.రమేష్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎన్.జయమ్మ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ తివారీ మన్మోహన్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

